# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :3ఇ-00 (కాంప్లిమెంటరీ కాపీ) ఆదివారం21 జూలై2024 పేజీలు : 12

Digital Edition


## రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం

### ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్



రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలన్నదే ప్రజా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఏ నిరుద్యోగ సమస్య అయితే తెలంగాణ ఆకాంక్షకు బలమైన కారణమైందో ఆ సమస్యను పరిష్కరించే దిశగా అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టమైన జాబ్ క్యాలండర్‌ను ప్రకటించబోతున్నామని చెప్పారు. ప్రతి ఏటా మార్చి 31 లోగా అన్ని శాఖల్లో ఏర్పడిన ఖాళీలను తెప్పించి జూన్ 2 నాటికి నోటిఫికేషన్ ఇచ్చి డిసెంబర్ 9 లోపు నియామక పత్రాలను ఎంపికైన అభ్యర్థుల చేతుల్లో పెట్టాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని సీఎం చెప్పారు.ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టివిక్రమార్క, ఇతర మంత్రివర్గ సహచరులతో కలిసి ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం" కార్యక్రమాన్ని సీఎంగారు లాంఛనంగా ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. సింగరేణి సంస్థ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో సివిల్స్‌లో ప్రిలిమ్స్ సాధించి మెయిన్స్‌కు ఎంపికైన యువతీ యువకులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తారు."నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తుందని ముందు ప్రభుత్వంపై విశ్వాసం, నమ్మకం ఉండాలి. ఈ ప్రభుత్వం కచ్చితంగా, సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించి సమర్థులైన వారిని ఎంపిక చేస్తుందన్న నమ్మకం రావాలి. ఎంపికలోనూ కచ్చితంగా సామాజిక న్యాయం పాటిస్తుంది. ఎస్సీ, ఎస్టీ ఓబీసీ, మహిళా రిజర్వేషన్లు పాటిస్తుంది. ఎలాంటి అపనమ్మకాలు అవసరం లేదన్న భావన రావాలి. సంస్థపై నమ్మకం ఉంటే నిరుద్యోగుల ఫోకస్ అంతా ప్రిపరేషన్‌పై ఉంటుంది" అని ముఖ్యమంత్రి వివరించారు.గ్రూప్ ప్యారా మెడికల్, పోలీస్, డీఎస్సీ, టెట్... ఇలా ఏ పరీక్షలైనా సరైన సమయంలో సమర్థవంతంగా నిర్వహించాలన్నదే ప్రభుత్వ ప్రాధాన్యత అని సీఎం చెప్పారు. కష్టపడే విద్యార్థులకు ఈ ప్రభుత్వం భుజం తడుతుందని భరోసానిచ్చారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే చిత్తశుద్ధితో 30 వేల ఖాళీలను భర్తీ చేసి నియామక పత్రాలను అందజేసిన విషయాన్ని గుర్తుచేస్తూ దాన్ని బట్టి ప్రభుత్వ ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చని తెలిపారు.నాడు తెలంగాణ అంటే నిరుద్యోగానికి పర్యాయపదంగా ఉండేదని, తెలంగాణ ఏర్పడినప్పుడు 20, 22 ఏళ్ళ వయసున్న యువకులు ఉద్యోగం కోసం గత పదేళ్లలో ఎన్నో ఆశలు పెట్టుకుంటే ఆనాడు జరిగిన అనేక పొరపాట్ల వల్ల ఏ పరీక్షా సమయానికి జరక్క, పరీక్షా పత్రాలు లీకయి పల్లి బఠాణీల్లా మార్కెట్‌లో దొరకడం వంటి అనేక పరిణామాల వల్ల వారిలో నమ్మకం సన్నగిల్లడమే కాకుండా వారి జీవితంలో పదేళ్ల విలువైన కాలం వృధా అయిందని ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ నుంచి యూపీఎస్సీ 2024 లో విజయం సాధించిన అభ్యర్థులకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జ్ఞాపికను అందజేసి అభినందించారు.



## విశ్వనగర నిర్మాణంలో అందరూ భాగం కావాలి

### కమ్మ గ్లోబల్ సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రణాళికలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యాన్ని తమ ప్రభుత్వం ఆహ్వానిస్తుందని, ఇందులో ఎవరి పట్లా వివక్ష చూపబోదని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చెప్పారు. హెచ్ఐసీసీలో కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.తెలంగాణలో ఎవరి పట్ల వివక్ష ఉండదని, అది ప్రజా ప్రభుత్వ విధానం కూడా కాదని సీఎం అన్నారు. అన్ని కులాల పట్ల అపారమైన గౌరవం ఉందని, కమ్మ ప్రతినిధుల నైపుణ్యాలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరి కష్టానికి గుర్తింపు, అవకాశాలు ఉంటాయని తెలిపారు.జాతీయ స్థాయిలో తెలుగు వారి నాయకత్వం లేని లోటు స్పష్టంగా కనబడుతోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గతంలో పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ , జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడుగారి లాంటి నాయకుల ప్రభావం ఢిల్లీలో స్పష్టంగా కనిపించేదని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో తెలుగు వారు రాణించే విషయంలో కుల మతాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. కమ్మ సంఘం కోసం వివాదంలో ఉన్న 5 ఎకరాల భూ సమస్యను ప్రభుత్వం పరిష్కరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.



## రుణమాఫీ

### దేశ చరిత్రలోనే చారిత్రాత్మకం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

తెలంగాణలో రైతులకు రుణమాఫీ అవుతున్న సంగతి తెలిసిందే.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రుణమాఫీ చేస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. అర్హులైన రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేయనుంది. మొదటగా లక్ష లోపు ఉన్నవారికి రుణమాఫీ అయింది. ఈ క్రమంలో.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన మొదట్లోనే 31 వేలకోట్ల రుణమాఫీ చేయడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకం అని అన్నారు. ఏదైనా సాంకేతిక సమస్య ఉంటే రైతు వేదికల వద్ద ఏఓ ఉంటారు.. సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీల ఆత్రుతతో రైతులను ప్రక్కదోవ పట్టిస్తున్నారని మంత్రి ఆరోపించారు.మీడియాలో తప్పుడు వార్తలొస్తున్నాయి. కానీ నిజ నిజాలను తెలుసుకొని ప్రసారాలు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతులను ఆగం చేయకుండా, అయోమయానికి గురి చేయొద్దని సూచించారు. రుణమాఫీకి అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరుగుతుంది.. ఏ ఒక్క రైతుకు అన్యాయం కానివ్వం అని అన్నారు. ఏ ఒక్క రైతు ఆందోళన చెందొద్దు.. ఇంత మంచి కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలి, కానీ బురదజల్లే కార్యక్రమం చేయొద్దని సూచించారు. రైతుబంధుకు మూటకట్టి పెట్టలేదు గత ప్రభుత్వం.. చెల్లించకుండా ఉంటే తమ ప్రభుత్వం వచ్చాక చెల్లించామని తెలిపారు. అలాగే.. రైతు భరోసా విధి విధానాలు ఖరారు చేసి రైతు భరోసా ఇస్తామని చెప్పారు. రైతులు నమ్మకంగా ఉండండి.. గత ప్రభుత్వం చేసిన మోసం వల్ల తమపై అపనమ్మకం పెట్టుకోవద్దు రైతులకు విజ్ఞప్తి చేశారు. రెండు లక్షల రుణమాఫీ అర్హులైన ప్రతి రైతుకు చేస్తామని తెలిపారు. ఇంకా నాలుగున్నర సంవత్సరాలు అధికారంలో ఉంటాము.. చేయకపోతే నిలదీయండని మంత్రి చెప్పారు.



## గవర్నర్ ను కలిసిన టీఆర్ఎస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్



భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు గవర్నర్ రాధాకృష్ణన్ నుకలిశారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చని అంశంపై ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత కేటీఆర్ మీడియాతో మాట్లాడారు."తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగంపై జరుగుతున్న దాడి, ఇతర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా తుంగలో తొక్కుతోందో ఆయనకు వివరించాం. హామీలు అమలు చేయాలన్న విద్యార్థుల అరెస్టులు, అక్రమ కేసులతో భయానక వాతావరణం సృష్టిస్తున్నారు. . హోంశాఖ కార్యదర్శిని పిలిచి వివరాలు అడుగుతానని చెప్పారు.

## శ్రీరెడ్డి మీద కేసు నమోదు



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

చేసింది తక్కువ సినిమాలే అయినా వివాదాలతో తెలుగు ప్రజలకు పరిచయమైన శ్రీరెడ్డి మీద కేసు నమోదయింది. ఏపీ మాజీ సీఎం వైయస్ జగన్ కి వీరాభిమానిగా తనను తాను చెప్పుకునే శ్రీరెడ్డి సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను దూషించిన కారణంగా ఆమె మీద కర్నూలు 3 టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. మంత్రులు నారా లోకేష్, అనిత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన శ్రీ రెడ్డి మీద తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకుడు రాజు యాదవ్ ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదును ఆధారంగా చేసుకుని కొన్ని వీడియోలను సమర్పించడంతో ఆమె మీద కేసు నమోదు చేశారు. ఒకానొక సమయంలో కాస్టింగ్ కౌచ్ అంటూ పెద్ద ఎత్తున టాలీవుడ్ లో కలకలం రేపిన శ్రీరెడ్డి తర్వాత తన మకాం చెన్నై మార్చిన సంగతి తెలిసిందే.

# మంచి మనసున్న పుణ్య దంపతులు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం// హాలియా//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియాలో రాపోలు"శ్రావణి రమేష్"కళ్యాణి.బుక్ స్టాల్ వారు పేదపిల్లల..మరియు అనాధ పిల్లల చదువుల కోసం.తమ వంతు సహాయంగా.పిల్లలకు. నోట్స్ బుక్స్.పంపిణీ చేస్తూ.అలాగే హాలియా అంగడి బజార్ నిర్మల స్కూల్ దగ్గర రైతు వేదిక ప్రక్కన గల "అక్షర కిరణం" మానసిక వికలాంగుల ఆనంద నిలయం.లోని పిల్లలకు.స్కూల్ బ్యాగులు.అందించి మానవతను చాటుకున్నారు.సార్ మీకు మీ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు సుఖ సంతోషాలను అష్ట ఐశ్వర్యాలు కల్గించాలని కోరుకుంటూ.సదా మీ సేవలో.మీ మేదరి పరంధ కిరణ్ కుమార్



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ

## చేసినజిల్లా కలెక్టర్.సి నారాయణ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం// హాలియా//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగాతనిఖీచేసిన కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఉద్యోగస్తుల హాజరు పట్టికను పరిశీలించిప్రభుత్వఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న సేవలను ఇటు రోగులతో అటుఉద్యోగులతో మమేకమై తెలుసుకోవడం జరిగింది. ఉద్యోగులందరూ తమ యొక్క విధి నిర్వహణను బాధ్యతాయుతంగాప్రజలకు మెరుగైన సేవలు అందించుటకు ఉపయోగించాలని ఈసందర్భంగా ఆయన కోరారు. గ్రామాలలో ప్రతి ఏఎన్ఎం సిస్టర్లుకానీ ప్రజలతో మమేకమై వారి యొక్క ఆరోగ్య పరిస్థితులనుతెలుసుకొని వారికి కావలసినటువంటి వైద్య సదుపాయాలనుకలిగించేందుకు తమ వంతు కృషి చేయాలని ఆదేశించారు .అలా మీరు చేసినట్లయితే మీకు మంచి పేరు వస్తుంది ప్రజల్లోమీకు ఆదరణ పెరుగుతుంది. ఈ సందర్భంగా విధి నిర్వహణకుగైరాజరైనటువంటి ప్రాథమిక కేంద్రంలోని సీనియర్ అసిస్టెంట్నుసస్పెండ్ చేసినట్లు తెలిపారు.ఇతను త్రిపురారం ప్రాథమికఆరోగ్యకేంద్రానికి కూడా ఇన్చార్జిగా ఉన్నారు సమాచారం.

# రైతులకు అన్యాయం చేయవద్దు ఫిర్యాదులను స్వీకరించాలి

## నూనె వెంకటస్వామిప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు

యాదాద్రి భువనగిరి జూలై 20 ప్రజా గొంతుక ప్రతినిధి



రుణమాఫీ అందని రైతులకు న్యాయం చేయాలని అధికారులు వెంటనే రైతులు ఇచ్చే ఫిర్యాదులను స్వీకరించాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి శనివారం. ఒక ప్రకటనలో తెలిపారు అనేకమంది రైతులు లక్ష రూపాయలు రుణమాఫీ తమక అందలేదని అధికారులు తమ ఖాతాలో రుణమాఫీ డబ్బులు చేరలేదని చెప్పడంతో గగ్గోలు చెందుతున్న రైతాంగాన్ని వెంటనే ఏ ఈ ఓ ఏవో ఏడిఏ డిఏఓ లను కలుస్తూ తమ యొక్క గోడను విన్నవించుకుంటున్నారని ఆయన అన్నారు వెంటనే అధికారులు వారి ఫిర్యాదులను స్వీకరించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆయన అన్నారు

# మంచి మనసున్న పుణ్య దంపతులు- పాంపాటి శ్రీనివాసరావు- రాధిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం// హాలియా//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా పట్టణం మిర్యాలగూడ రోడ్డులో గల శ్రీనివాస బుక్ స్టాల్ యజమాని పాంపాటి శ్రీనివాసరావు –రాధిక దంపతులు అక్షర కిరణం మానసిక వికలాంగుల ఆనంద నిలయం.లోని ఫస్ట్ క్లాస్ అబ్బాయికీ స్కూల్ బ్యాగ్.స్టడి మెటీరియల్ అందించారు..సార్ మీకు అక్షర తరుపున హృదయపూర్వక ధ్యవాదములు. సదా మీ సేవలో.. మీ మేదరి పరంధ కిరణ్ కుమార్.



# పాలబిషేకం చేసిన కాంగ్రెస్ నేతలు

## ప్రజా గొంతుక , యాదాద్రి ( ఆత్మకూర్)

వరంగల్ రైతు డిక్లరేషన్ సమావేశంలో భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఏక కాలంలో 2 లక్షల పంట రుణ మాఫీ చేసిన సిఎం రేవంత్ రెడ్డి గారికి మరియు నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచే బడుగు బలహీనవర్గాల నాయకుడు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య గార్లకు కృతజ్ఞతగా ఆత్మకూరు మండలం పల్లె పహాడ్ గ్రామంలో వారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది




# బిక్షమయ్య గౌడ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పారిశ్రామికవేత్త తొర్ర విష్ణు

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి (ఆత్మకూర్ ఎం)

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తొర్ర విష్ణు హైదరాబాద్ లో మాజీ శాసన సభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా తొర్ర విష్ణు మాట్లాడుతూ భగవంతుడు మీకు ఆయూ ఆరోగ్యాలు ఇవ్వాలని ఇంకా మీరు ఉన్నత పదవులు చేపట్టాలని , పేద ప్రజలకు కొండంత అండగా నిలబడాలని కోరుకున్నారు .



# పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

## చేకూరి గణేష్ మాదిగ
## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం ,దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థుల పట్ల వివక్షత చూపడం సరికాదన్నారు ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో రాష్ట్రంలో వివిధ కోర్సులను పూర్తి చేసి ప్రవేశ పరీక్షలు పూర్తయికౌన్సిలింగ్ చేసే సమయం వచ్చినందున విద్యార్థులు ఒక కళాశాల నుండి మరో కళాశాలకు వెళ్లాలంటే ఒరిజినల్ ధ్రువపత్రాలు తప్పకుండా ఉండాలి కళాశాల యాజమాన్యాలు పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ తమకు అందలేదని పూర్తిగా చెల్లిస్తేనే ఒరిజినల్ ధృవపత్రాలు ఇస్తామని చెప్తున్నారు ప్రభుత్వ నుండి ఉపకార వేతనాలు అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఉన్నత విద్య అందకుండా విద్యార్థుల పట్ల గత ప్రభుత్వం చేసిన విధంగానే ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయొద్దని తక్షణమే నిధులను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. లేనియెడల పెద్ద ఎత్తున ప్రభుత్వంపై యుద్ధం చేస్తామని తెలిపారు.

# సుప్రీంకోర్టు తీర్పు వెలువడేలోపే గ్రామాలలో జెండావిష్కరణలు జరగాలి-ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజకవర్గం// నిడమనూరు//



నల్లగొండ జిల్లా నిడమనూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ దిమ్మల నిర్మాణం జండా ఆవిష్కరణలు జరగాలని కోరుతూబిమాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు. ఎమ్మార్పీఎస్ వల్లభాపురం గ్రామ కమిటీ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్న మాదిగ హాజరై మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా అనేక సామాజిక మానవతా ఉద్యమాలతో తెలుగు నేలను పున పాలకుల కుట్రలను చేదిస్తు, ఉద్యమ ద్రోహుల వెన్నుపోట్లను భరిస్తూ, స్వార్థపరుల కల్పించే అడ్డంకులను ఎదుర్కొంటూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 ఏండ్లుగా సజీవంగా నిలబడిందంటే మంద కృష్ణ మాదిగ సమర్థవంతమైన నాయకత్వమే కారణమని అన్నారు.75 యేండ్ల స్వతంత్ర్య భారతదేశంలో సుదీర్ఘంగా నడుస్తున్న అతి పెద్ద ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే, ఇన్ని ఏండ్ల పోరాటంలో మాదిగ జాతికి ఆత్మగౌరవం, అస్థిత్వం, గుర్తింపుతో పాటు మొదటి దశలో ఎస్సీ వర్గీకరణ సాధించడం ద్వారా 25 వేల ఉద్యోగాలను ఎమ్మార్పీఎస్ అందించిందని అన్నారు.అలాగే మానవతా దృక్పథంతో గుండె జబ్బుల చిన్నారుల కోసం, వికలాంగులు వృద్దులు వితంతువుల కోసం, తెలంగాణ అమరవీరుల కోసం, హత్యలకు అత్యాచారాలకు గురైన మహిళల కోసం ఇలా ఎన్నో పోరాటాలు చేసి వారి సమస్యలు పరిష్కరించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు. గోవిందు రమణయ్య ఇరుగంటి శ్రీను బోయ రవి బొల్లంపల్లి మైసయ్య ఇరుగంటి లింగయ్య గోవిందు బసవయ్య. తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం.. జాగ్రత్త సుమా..!

**పోచమ్మ మైసమ్మ ఉమ్మడి బోనాల సందర్భంగాలి**

**8వ వార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్..**

**వార్డుల్లో సమస్యలు తెలుసుకుంటున్న యువ నాయకులు మురళీకృష్ణ ...**





**ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో**

శంషాబాద్ మున్సిపాలిటీలోని 8వ వార్డులో శనివారం ఉదయం మున్సిపల్ కమిషనర్ యువ నాయకులు తోకల మురళి కృష్ణ శానిటేజరీ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ , పోచమ్మ మైసమ్మ ఉమ్మడి బోనాల సందర్భంగా పర్యటించారు.ఈ సందర్భంగా వార్డు అంతటా పాదయాత్రగా తిరుగుతూ మురికి కాలువలను, కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్లపై, లోతట్టు ప్రాంతాలు,డ్రైనేజి కాలువను మరియు అపరిశుభ్రమైన ప్రాంతాలను పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు సంభవించే అవకాశం ఉందని, ప్రజలందరూ వ్యక్తిగత పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.వార్డులలో పారిశుధ్య సమస్యల పరిష్కారానికి పారిశుధ్య సిబ్బంది, అధికారులు అందుబాటులో ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది , 8వ వార్డు జవాన్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.....

# వర్షంలో సైతం....పాలాభిషేకం

**సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

**ప్రజా గొంతుక//ప్రతినిధి మహేశ్వరం// జూలై 20 (చిక్కిరి శ్రీకాంత్)**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పోరండ్ల గ్రామం లో గ్రామ శాఖ అధ్యక్షుడు బుడుగు రాఘవేందర్ ఆధ్వర్యంలో

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది అందులో గ్రామ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ జి.దామోదర్ రావు, గ్రామ మాజీ అధ్యక్షులు ఎం.ఫాండు,ఎర్ర.యాదయ్య మహిళా అధ్యక్షులు జి పుష్పలత,మాజీ నెంబర్ జె శ్రీనివాస్,పెంజర్ల యాదయ్య, బుడుగు అంజయ్య, తవిటి పాపయ్య,ఎర్ర లింగయ్య, మోడీ సురేష్,నందిగామ చంద్రశేఖర్,బుడుగు కృష్ణయ్య,బుడుగు సత్తయ్య,బుడుగు పెద్ద కృష్ణయ్య, దెండే రమేష్,బుడుగు యాదయ్య,డి బాలయ్య,తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని కలిసిన ఆదివాసి ఎరుకల సంఘం నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//





తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ని తెలంగాణ రాష్ట్ర లో ఉన్న ఎరుకల ప్రజల వివిధ సమస్యల పైన జరగబోనే అసెంబ్లీ సమావేశాలలో జీరో హావర్స్ లో ఎరుకల సమస్యల పైన మాట్లడవలసిందిగా కోరడం జరిగింది...ఏకలవ్య కార్పొరేషన్ కు 1000 కోట్లు కేటాయించాలని,ప్రత్యేక ఎస్ టి కమిషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర చీఫ్ అడ్వైసర్ శ్రీరాం సదానందం,రస్థాపురం సత్యనారాయణ,బాణపురం శ్రీ రాములు,రాష్ట్ర అధ్యక్షుడు లోకినీ రాజు గారు,వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, ప్రధాన కార్యదర్శి కుతాడి రవికుమార్,గుండ్లపొచ్చంపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ధమనగరి ప్రభాకర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ రామ్ ఆనంద్,కుతాడి సురేష్, పతపాల్లి నరసింహ,కురకుల శ్రీనివాస్,మన్సర్ సాయి,ఉండ్రతి రవి,ఎరుకల సంఘం నాయకులు పాల్గొన్నారు

# పంజాబ్ నేషనల్ బ్యాంకు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**డాక్టర్ జాడి రామరాజు నేతకానీ**

ప్రజాగొంతుక న్యూస్ రిపోర్టర్//వెంకటాపురం



ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధి లో బీజేపీ రాష్ట్ర నాయకులు కిసాన్ మోర్చా ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డాక్టర్ జాడి రామరాజు నేత మాట్లాడుతూ పంజాబ్ నేషనల్ బ్యాంక్ కన్నాయిగూడెం రైతులకు అందుబాటులో ఉంటేనే ప్రజలకు రైతులకు బ్యాంక్ నుండి రుణాలు తీసుకునే వారికే కానీ చెల్లించే వారికీ అందుబాటులో ఉండడం వలన అనేక సమస్యలు పరిస్కారం అయ్యావకాశాలు ఉంటాయని భారతీయజానాతపార్టీ నాయకులు డాక్టర్ జాడి రామరాజు నేత అన్నారు గతం లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ అధికార్లకు సరైన సౌకర్యం లేకపోవడం బ్యాంక్ నుండి సేవలు అందించడానికి బిల్డింగ్స్ లేకపోవడం వలన పంజాబ్ నేషనల్ బ్యాంక్ ను 1991 నవంబర్ లో ఏటూరునాగారం కు తరలించి కన్నాయిగూడెం మండల ప్రజలకు సేవాలాందిస్తున్నారని అన్నారు కానీ ఇక్కడి నుండి సేవలను అందించడం వలన చాలా మంది ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు బ్యాంకు సేవలకు దూరంగాయ్యారని అన్నారు అదే విదంగా ఈ రోజు కన్నాయిగూడెం పంజాబ్ నేషనల్ బ్యాంక్ ను ఏటూరునాగారం నుండి కన్నాయిగూడెం కుతరలించి కన్నాయిగూడెం మండల ప్రజలకు రైతులకు సేవలు అందించడానికి అనుకూలమైన బిల్డింగ్స్ రవాణాసౌకర్యం బ్యాంక్ అధికారులు ఉండడానికి అనుకూలమైన అవకాశాలు ఉన్నందున కాబట్టి ఏటూరునాగారం నుండి పంజాబ్ నేషనల్ బ్యాంక్ కన్నాయిగూడెం కు తరలించి అక్కడే రైతులకు సేవాలాందించాలని భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిసాన్ మోర్చా ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డాక్టర్ జాడి రామరాజు నేత అన్నారు

# పాత టీచర్ల కు వీడ్కోలు కొత్త టీచర్ల కు స్వాగతం

**ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం, లింగోజిగూడెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయుల వీడ్కోలు పార్టీ పిల్లలు ఎంతో ఘనంగా నిర్వహించారు ఈ వీడ్కోలు పార్టీ లో పూర్వ ఉపాధ్యాయినిరాళ్ళు రజిత,రమాదేవి,మంగమ్మ పాల్గొన్నారు విద్యార్థులు టీచర్లు చూసి ఎంతో భావోద్వేగానికి గురి అయ్యారు పది సంవత్సరాల నుండి మాకు విద్య బుద్దులు నేర్పిన మీరు ఒకేసారి వెళ్ళుట చూసి విద్యార్థులు బాధపడ్డారు ప్రధానోపాధ్యాయులు కురెళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీ అనేది తప్పనిసరి అని పిల్లలను ఓదార్చారు కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ పాత వారికి వీడ్కోలు చెపుతూ సాంస్కృతి కార్యక్రమాలు తో ఆట పాటలతో ఉపాధ్యాయులకు స్వాగతం,వీడ్కోలు ఘనంగా పలికారు కొత్తగా వచ్చిన టీచర్లు చక్కగా బోధించి పిల్లల మనస్సులు దోచుకోవాలని పాఠశాల స్ట్రెంత్ పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు కురెళ్ళ శ్రీనివాస రావు ,మాధవ రెడ్డి,రజిత మంగమ్మ రమ్యదేవి కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు అరుణ,పురుషోత్తమ చారి,రమేష్ రెడ్డి విజయ లక్ష్మి,అనిల్ కుమార్ రెడ్డి,దేవేందర్,మహేష్ పాల్గొన్నారు



# చదివిన పాఠశాలకు మైక్ సెట్ బహూకరించిన పూర్వ విద్యార్థినీలు

**ప్రజా గొంతుక జులై 20 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ**



దేవరకొండ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో శనివారం రోజు అదే పాఠశాలలో చదివిన 1997-1998 పదవ తరగతి పూర్వ విద్యార్థినిలు పాఠశాలకు ఏ సి డి సి మైక్ సెట్ , మరియు గోడ గడియారం లను పాఠశాల హెడ్మాస్టర్ రేబాక మేడం మరియు ఉపాధ్యాయులకు బహూకరించారు..

ఈ సందర్భంగా పూర్వ విద్యార్థిని గంజియాదేశ్వరి మాట్లాడుతూ... ఇటీవలే దేవరకొండ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 97- 98 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ ముప్పై మంది విద్యార్థినులు, మరియు పూర్వ ఉపాధ్యాయులతో కలిసి చదువుకున్న పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నామని, ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో తమ వద్ద మిగిలిన డబ్బులతో పాఠశాలకు అవసరమయ్యే మైక్ సెట్, గోడ గడియారం లను బహుకరించామని అన్నారు... చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత సహాయం చేసి రుణం తీర్చుకోవడానికి తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి ప్రయత్నం చేస్తున్నామని అలాగే అందరూ తమ తమ పాఠశాలలకు సహాయం చేస్తే బాగుంటుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ హెడ్మాస్టర్ రేబాక, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయిరాళ్లు గంజియాదేశ్వరి, ముసిని ధనలక్ష్మి, ముసిని అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు..

# వర్షపు నీటితో జలమయమైన రోడ్లను

# దారి మళ్లించిన మున్సిపల్ చైర్ పర్సన్ .

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో,

వర్షం నీరు రోడ్డు పైకి చేరి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడడంతో విషయం తెలుసుకున్న మున్సిపల్ చైన్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు హుటాహుటిన వర్షపు నీరును దారిమలించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మున్సిపల్ పరిధిలోని సుభాష్ నగర్ లో రోడ్లు జలమయం కావడంతో తక్షణమే చైర్పర్సన్ చేరుకొని జెసిబి సహాయంతో రోడ్డుపై ఉన్న నీరు నిలువకుండా చర్యలు చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ, వర్షాకాలం దృష్ట్యా రహదారులపై,కాలనీలలో ఇండ్లకు నీరు చేరితే తక్షణమే మున్సిపల్ కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. వర్షంలో ప్రజలు ఎవ్వరు ఇబ్బందులు ఎదుర్కోవద్దని ముందస్తు చర్యలు చేపడుతున్నామని, వర్షాకాలంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ,వివిధ రకాల రుగ్మతలు దరి చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా మంచినీరు విషయంలో అధిక జాగ్రత్తలు పాటించాలని, శిధిలావస్థకు చేరిన ఇండ్లలో ఎవరు నివసించవద్దనివర్షాల కారణంగా అవి కూలిపోయే ప్రమాదం ఉంటుందని సూచించారు. వారి వెంట మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ , సిబ్బంది పలువురు పాల్గొన్నారు.





## నింగినేల చినుకుల చిటపటలు పల్లవి

ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 20 (చిక్కిరి శ్రీకాంత్)

రేయి పగలు చరణాలు
క్షణమాగదు ఈ గానం
జడివాన వీణ గానం
రోడ్లన్నీ అలల చెరువులు
కొండలన్నీ తడినిగనిగల తరువులు
పుడమి లోలోతులను
తడిపింది వర్షం
గ్రీష్మ తాపాలకు పూర్తిగా
ఒసగింది మోక్షం
ఎటుచూసినా ఎర్రని బురద నీళ్ళమయం
అటుజూస్తే వాగువంకల వరదపొంగుల మహాప్రళయం
మారుమూల ప్రాంతాలన్నీ జలదిగ్బంధం
లోతట్టు ప్రాంతాలన్నీ బిక్కుబిక్కుమంటున్న చందం
మా ఊరి వాగులో
పరవళ్ళ హుషారు
అన్నదాతల కళ్ళలో
ఆశల ముసురు
నిండుకుండల ప్రాజెక్టులేమో ఎగువననిండడం
జలసౌభాగ్యభావం
సామర్థ్యానికి మించిన జలాలు దిగువకు వదలడం
ఇపుడు ఆవశ్యక రాగం
వాన వీణ గానం
కోటిరాగాల సుదీర్ఘ గాన యజ్ఞమిది
కొండగాలులు దిగివచ్చేను ఇలాతలం
వెచ్చనిగుండెలను గిచ్చేను శీతలంగా
అందాల ఆకాశ నీలంలో
ఆషాఢమేఘాలు అలా తేలుతూ
అనురాగాన పోటిపడుతున్న
ఆవేశ కాలం
చుట్టూ ఆకుపచ్చని
కొండల అరణ్యాలు
ఇపుడు పల్లెపట్టణాలు
చిరపుంజీ, మాసిన్రామ్ లు
ఊరువాడా జడివాన రాగాలు
కళ్ళముందంతా తడిఅలజడి భావాలు
ఇళ్ళలో గజగజస్వరాల ఎడదలు
ఇక పై విషజ్వారాల బెడదలు
వాన వీణ గానం
కోటి రాగాల సుదీర్ఘ గానం..

మీ చిక్కిరి శ్రీకాంత్



## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లయన్స్ మిత్ర నూతన అధ్యక్షుని కూరెళ్ళ కృష్ణ చారి కి ఘన సన్మానం

ప్రజా గొంతుక జూలై 20 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ పట్టణంలో లయన్స్ మిత్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కూరెళ్ళ కృష్ణ చారి ని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి మితాయి తినిపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... కూరెళ్ళ కృష్ణ చారి గతం 15 సంవత్సరాల నుండి బీసీ బహుజన సామాజిక ఉద్యమాలలో పోరాటం చేసి ఇంటర్నేషనల్ లయన్స్ మిత్ర గ్రూప్ లో గత రెండు సంవత్సరాలుగా పని చేసినందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు. అతను సేవలను గుర్తించి జాతీయస్థాయిలో సేవారత్నం అవార్డులు అందించారు. ఇదేవిధంగా ముందు ముందు ప్రజాసేవలో, సామాజిక సేవలో, బీసీ ఉద్యమంలో పాల్గొంటూ అనే రకములైనటువంటి పదవులను పొందుతూ సమాజానికి, సంఘ శ్రేయస్సుకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లోటి భాస్కరాచారి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు అంకం చంద్రమౌళి, రాసమల్ల నాగయ్య ముదిరాజ్, చేరుపల్లి జయలక్ష్మి, ముసిని సత్యం,గౌరోజు బ్రహ్మాచారి,వనం శ్రీను,ఇరగ దిండ్ల కృష్ణ, కొర్ర కిషన్నాయక్ ,సయ్యద్ అజ్మతుల్ల,మోతిలాల్,శ్రీనివాస్ రెడ్డి,వెంకట,పాండు తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణం శనివారం ప్రజా భవన్ లో రాజీవ్ గాంధీ సివిల్స్ పథకాన్ని ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తో కలిసి పాల్గొన్న మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు రాష్ట్రం నుంచి సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా ఆర్థిక సాయం అందజేసినారు ఈ కార్యక్రమంలో

మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, సీఎం సలహాదారు (ప్రోటోకాల్ ) హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు, ఎంపీ లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సింగరేణి సీఎండీ బలరామ్ నాయక్ ఐఎన్టియుసి నాయకులు జనక్ ప్రసాద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.







## గుడుంబా తయారు సిద్ధంగా ఉన్న బెల్లం పానకం ధ్వంసం,18 లీటర్లు స్వాధీనం .

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

రామగుండం కమీషనరేట్ పెద్దపల్లి జోన్ రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని బేగంపేట్ గ్రామం లో గుడుంబా తయారు చేస్తున్నారు అనే పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించగా,

గుడుంబా తయారీ చేస్తున్న బొంతల రమేష్( 40) నుండి 1000 లీటర్లు గుడుంబా తయారీకి సిద్ధం గా ఉన్న బెల్లం పానకం, 18 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్న పోలీసులు. టాస్క్ ఫోర్స్ సిబ్బంది ని చూసి పారిపోయిన నిందితుడు. ఈ దాడిలో హెడ్ కానిస్టేబుల్ ఏలియా, మహేందర్, కానిస్టేబుల్స్ చంద్రశేఖర్, సునీల్, రాజేందర్ లు పాల్గొన్నారు. తదుపరి విచారణ నిమిత్తం స్వాధీనం చేసుకున్న 18 లీటర్ల గుడుంబాను రామగిరి పోలీస్ వారికి అప్పగింకారు. 1000 లీటర్లు గుడుంబా తయారీకి సిద్ధం గా ఉన్న బెల్లం పానకం ధ్వంసం చేశారు.



## శ్రీ వాసవి సేవా సమితి జిల్లా కన్వీనర్ గా బచ్చు పురుషోత్తం నియామకం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా శ్రీ వాసవి సేవా సమితి జిల్లా కన్వీనర్ గా బచ్చు పురుషోత్తం ను నియమిస్తున్నట్లు శ్రీ వాసవి సేవా సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బచ్చు పురుషోత్తం మాట్లాడుతూ నా పై నమ్మకం తో శ్రీ వాసవి సేవాసమితి ద్వారా సేవ చేసే అవకాశం అదృష్టం గా భావిస్తున్నట్లు తెలిపారు. నా నియామకానికి సహకరించిన శ్రీ వాసవి సేవా సమితి గౌరవ చైర్మన్ మాజీ రాజ్యసభ సభ్యులు ప్రముఖ వ్యాపారవేత్త టీజీ వెంకటేష్ ,శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్ శెట్టి కి ధన్యవాదములు తెలిపారు . త్వరలో పూర్తి స్థాయి జిల్లా కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భముగా పట్టణ ప్రముఖులతో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు..



# అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు. పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం



అత్యవసర సమయంలో డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వండి.

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ శుక్రవారం రోజున ఒక ప్రకటనను విడుదల చేశారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు ,డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని తెలిపారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు తెలిపారు.పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని సీపీ తెలిపారు. ఎడతెరపీ లేకుండా వర్షాలు కురుస్తున్నందున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజల భద్రత,ప్రాణా రక్షణ ను దృష్టిలో పెట్టుకొని డ్యామ్ లు, పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయడం జరిగిందని ,సాధారణ పరిస్థితి వచ్చే వరకు అక్కడికి ఎవరు ప్రజలు వెళ్లకూడదని సూచించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,కాలువలు,నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళరాదని, చెట్ల కింద,పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు, విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదని తెలిపారు.ఎవ్వరు కూడా ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువులోకి,నాలాలు , డ్యామ్స్, వాటర్ ఫాల్స్ , చేపల వేటకు గాని వెళ్ళరాదు. అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలి. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్%డ%బి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్, బారిగేడ్స్, హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని, ప్రత్యేక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు.వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి, గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించాలని కోరారు.వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు అని సూచించారు.

# మొక్కలు నాటి వాటి సంరక్షణ తీసుకోవాలి.

## సీఐ.ఎంపీడీవో లతో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.

### ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఆమన గల్లు):



మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు..వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమనగల్లు మండలంలోని మేడిగడ్డ తండా గేటు సమీపంలో ఉన్న వెంచర్ ప్రాంతంలో సీఐ.ప్రమోద్ కుమార్,ఎంపీడీవో మాధురి,ఎస్సై వెంకటేష్,ఫారెస్ట్ అధికారి దేవేందర్ లతో కలిసి మొక్కలునాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాలుష్యాన్ని అరికట్టడంతో పాటు,వర్షాలు అధికంగా కురిసేందుకు మొక్కలు దోహదం చేస్తాయని,అడవులు ఎక్కువగా ఉన్నచోటనే వర్షాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అన్నారు.అందువల్ల ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోరారు.కాలుష్యం వల్ల కలిగే పరిణామాలు,ఇటీవల కరోనా ఉదంతం ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు.మొక్కలు నాటే బాధ్యత ఒక్క ప్రభుత్వానిది మాత్రమే కాదని,ప్రజలు,స్వచ్ఛంద సంస్థలు,అధికారులు,ప్రజా ప్రతినిధులు అందరూ మొక్కలు నాటాలని కోరారు.ప్రత్యేకించి రాజకీయ నాయకులు పార్టీలకతీతంగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని చెప్పారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం కల్వకుర్తి నియోజకవర్గంలో ఈ సంవత్సరం 66 లక్షల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని,మొక్కలు నాటడంతో పాటు నాటిన ప్రతి మొక్క సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని,మొక్కలు నాటే కార్యక్రమం మన భవిష్యత్తుకు సంబంధించిందని, ఎక్కడ ఖాళీ స్థలం ఉన్న,ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా అన్ని స్థలాలలో అలాగే రహదారులకు ఇరువైపులా అన్నిచోట్ల మొక్కలు నాటాలని కోరారు.వనమహోత్సవం లక్ష్యాలను వివరించారు.ఈ కార్యక్రమంలో కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా,మాజీ ఎంపీపీ.అనిత విజయ్ ఆమనగల్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వసుపుల మానయ్య,మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు జగన్,కృష్ణా నాయక్,కాలే మల్లయ్య,పర్వతాలు,రాఘవేందర్,ఎంగలి ప్రసాద్,ఖాదర్,శ్రీనివాస్ రెడ్డి,మైసయ్య,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...




మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్..
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ మాట్లాడుతూ ఇంటి పరిసరాల ప్రాంతాలలో నీరును నిల్వ ఉండకుండా చూడాలని పాత టైర్లు కొబ్బరి బోండాలు లాంటి వాటిలో నీరు నిల్వ ఉండి దోమలు గుడ్లు పెట్టి సంతానాన్ని ఉత్పత్తి చేస్తాయని ఆ దోమల వలన.అనేక వ్యాధులు.ప్రభలుతాయని ఎల్లప్పుడూ ఇంటి పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని. ముఖ్యంగా హౌసింగ్ బోర్డ్.లాంటి లోతట్టు ప్రాంతాల వారు వర్షాలు పడినప్పుడు మురికి కాలువల గుండా వర్షపు నీరు ప్రవాహం ఎక్కువై ఇళ్లల్లోకి వచ్చే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. మున్సిపల్ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఏదైనా ఇబ్బంది తలెత్తినప్పుడు మున్సిపల్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని జమ్మికుంట ప్రజలకు మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ సూచించారు...

# గంజాయి, మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి



రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా శుక్రవారం రోజున గాయత్రి జూనియర్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పెద్దపల్లి సిఐ ఆర్.కృష్ణ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంజాయి తదితర మాదగద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని, విద్యార్థులు గంజాయి మాదక ద్రవ్యాలకు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కావద్దని, వాటికి ఆకర్షితులు అయి జీవితాలు నాశనం చేసుకోవొద్దని,అంతేకాకుండా విద్యార్థులు చదువు పై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని జీవితం లో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఎటువంటి చెడు అలవాట్లు లేకుండా తమ తల్లీ తండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలియచేసారు. ఎవరైనా గంజాయి అమ్మినా, పీల్చిన తమ దృష్టికి తేవాలని, గంజాయి మహమ్మారి నిర్మూలనలో అందరు తమ వంతుగా కృషిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ రౌఫ్ ఖాన్ ,రూరల్ ఎస్సై మల్లేష్ ,కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,కళాశాల విద్యార్థులు, కళాశాల లెక్చరర్స్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి.

పోమాల్ పల్లి అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం.
హాజరైన సూపర్వైజర్ దివ్య.
ప్రజా గొంతుక /జులై 20/రంగా రెడ్డి జిల్లా బ్యూరో



కేశంపేట (పోమాల్ పల్లి :అంగన్వాడీ కేంద్రాల్లో తల్లులు,పిల్లలకు అందిస్తున్న సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అంగన్వాడి సూపర్వైజర్ దివ్య..బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పోమాల్ పల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ శ్రీమతి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్లస్టర్ సూపర్వైజర్ దివ్య హాజరయ్యారు.ముందుగా చిన్నారులతో కలిసి సరస్వతి చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేయించారు.అనంతరం చిన్నారులకు టీచర్ కలిసి సరస్వతీ నామాన్ని రాయించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులను ఉద్దేశించి సూపర్వైజర్ మాట్లాడుతూ,,, ప్రతిరోజు అంగన్వాడి కేంద్రానికి తమ పిల్లలను తల్లిదండ్రులు కచ్చితంగా పంపాలని కోరారు.అలాగే గర్భిణీ స్త్రీలు,మహిళలు, యుక్త వయసు అమ్మాయిలు అంగన్వాడి కేంద్రానికివచ్చిసేవలనుఉపయోగించుకోవాలనిసూచించారు.ఈకార్యక్రమంలోఆశాకార్యకర్తపద్మ,చిన్నారులతల్లులుకృష్ణవేణి,పద్మ,గాయత్రి,మమత,అఖిల,యాదమ్మ,ఉమాదేవి,బాలమణి,సుగుణ,విద్యార్థులు,తల్లిదండ్రులు,మహిళలు పాల్గొన్నారు.

# అత్యవసర సమయాలలో తప్ప బయటికి రాకూడదు

మధిర టౌన్ పోలీస్.....
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



రెండు రోజులపాటు జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా జిల్లా పోలీసు యంత్రంగాం పూర్తి అప్రమత్తత.ఎటువంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలి.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.రాష్ట్ర వాతావరణ శాఖ రెండు రోజుల పాటు భారీ వర్షాలు (రెడ్ అలర్ట్) సూచించిన కారణంగా ప్రజలకు ఎటువంటి ప్రమాదం తలెత్తకుండా జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ సునీల్ దత్ గారి సూచనల మేరకు జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా పోలీసు అధికారులు ఎల్లవేళలా అప్రమత్తతతో విధులను నిర్వర్తిస్తుంది. ప్రజలు అత్యవసర సమయాలలో తప్ప బయటకి రాకూడదని సూచించారు. ఎటువంటి సమస్యలు ఉన్న అత్యవసర సమయంలో డయల్ 100 కు 24 గంటలు అత్యవసర సమయంలో స్పందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారు , ప్రజలు స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలి, ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా కాపాడతారని తెలిపారు. భారీ వర్షాలు పడి వరదలు సంభవించినప్పుడు కల్వట్ల లో లో బ్రిడ్జిలను గమనిస్తూ ఉండాలి బ్రిడ్జిలపై నుండి నీరు ప్రవహించే సమయాలలో ప్రజలు వాటిని దాటకుండా ఉండాలి జలాశయాలు, చెరువులు వాగుల వద్ద మత్స్యకారులు, ప్రజలు చేపల వేటకు వెళ్లకుండా ఉండాలి . వర్షం భారీగా ఉన్నప్పుడు పొలాలలో రైతులు విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని విద్యుత్ స్తంభాలను గాని వైర్లను కానీ చేతులతో తాకకుండా ఉండాలని కోరుతున్నాం చెట్ల కింద పాడైన పాత భవనాల కింద శిథిలావస్థలో ఉన్న భవనాల పక్కన ఉండకుండా చూడాలి ముఖ్యంగా విద్యార్థులు పిల్లలు పాత భవనాలలో ఉండకుండా చూడాలని తెలిపారు. వాహనదారులు రోడ్లపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా వాహనాలు నడపాలని, నీటి ప్రవాహం, వర్షం వల్ల ఏర్పడిన గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని కోరుతున్నాం.

# బ్యాక్టీరియాద్వారావ్యాపించేకాండంకుళ్ళు తెగుళ్ల,గురించిరైతులకుతెలియజేసిన...



ఏ ఈ ఓ భరత్ సింహ.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా ఇటిక్యాలమండలం,చాగాపురంగ్రామంలో,రైతులసమక్షంలో ఏఈఓ భరతసింహామొక్కజొన్న పంటలనుపరిశీలించడం జరిగింది.భూమిలోపదను ఎక్కువగా ఉండటం వలనబ్యాక్టీరియాద్వారా వ్యాపించే బ్యాక్టీరియా కాండం కుళ్ళు గురించి రైతులకుఏఈవోవివరించడం జరిగింది.బ్యాక్టీరియాకాండంకుళ్ళు తెగుళ్ల మొక్క యొక్క కాండం మరియు మొదలదగ్గరకుళ్ళిపోయి మురికిపోయి దుర్వాసన వస్తుమొక్కలుపడిపోతూ ఉంటాయి. దీనికి గాని రైతు సోదరులు కాపర్ ఆక్సి క్లోరైడ్(3) గ్రాములు లీటర్ నీటికి కలిపింప్లాంటమైసిన్ 0.4 గ్రాములు లీటర్ నీటికి కలిపి మొక్క మొదల దగ్గరపిచికారీచేయవలసిందిగా రైతులకు ఏఈఓ భరత సింహా సూచించడం జరిగింది.

# తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశ ఆహ్వానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పందు// వెంకటాపురం

ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని ఎంపీపీ ఎస్ రంగరాజపురం స్కూల్లో తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశ ఆహ్వాన కార్యక్రమం జరిగింది ఇందులో ఉపాధ్యాయులు విద్యార్థులు వారి యొక్క నడవడిక గురించి చెప్పడం జరిగింది వాళ్ల యొక్క ప్రతిభ పరిజ్ఞానం గురించి మాట్లాడడం జరిగింది హెడ్మాస్టర్ పూనం రమణయ్య గారు మరియు ఉపాధ్యాయులు సుధాకర్ మరియు తోటి ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రతిభ గురించి మాట్లాడారు అందులో విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించారు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులతో ప్రతిరోజు స్కూల్ కు తప్పనిసరిగా పిల్లలను పంపవలసిందిగా కోరారు ఒకవేళ స్కూలుకు రాని కారణంగా ఉంటే లీవ్ లెటర్ పంపించమని కోరారు మరియు స్కూల్ విద్యార్థులకు మార్నింగ్ రాగి జావ మధ్యాహ్నం పప్పు అన్నం మరియు గుడ్డు పౌష్టికాహారం పెడుతున్నామని చెప్పారు ప్రైవేట్ పాఠశాలలతో పోల్చుకుంటే గవర్నమెంట్ పాఠశాలలు చాలా ఉన్నతమైనవి టీచర్స్ కూడా చాలా అనుభవం కలిగిన వారమని కష్టం తెలిసిన వారమని పేదవారి పిల్లలు మంచి చదువులు చదువుకుని వృద్ధిలోకి రావాలని అటువంటి విషయాలు ఇప్పటినుండే చెబుకుంటూ తల్లిదండ్రుల యొక్క కష్టం విలువ తెలియజేస్తూ విద్యార్థులను మోటివేషన్ చేయడం జరుగుతుంది అని చెప్పారు ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు తోడు ఉపాధ్యాయులు పిల్లల యొక్క తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది



# మీర్పేట్ గడ్డ బీఆర్ఎస్ అడ్డ..



అధికార పార్టీల ఎత్తులను చిత్తు చేసిన బిఆర్ఎస్ పార్టీ..కామేష్ రెడ్డి

మేయర్ అయినా,డిప్యూటీ మేయర్ అయినా కిక్ బాక్సింగ్ గ్రౌండ్లో గెలిచేది బిఆర్ఎస్ పార్టీ నే.. ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసిన అధికార పక్షాలు.. ఇది అధికార పక్షాలకు చెంపపెట్టు లాంటిది..

ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 20 చిక్కిరి (శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నిన్న జరిగిన డిప్యూటీ మేయర్ అవిశ్వాస తీర్మానంలో విజయం సాధించిన మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు.అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ భవన్లో ప్రస్తుత శాసనసభ్యులు. కేటీఆర్ ని, సబితా ఇంద్రా రెడ్డిని మర్యాదపూర్వక కలిసి డిప్యూటీ మేయర్ పై అవిశ్వాస తీర్మానము ప్రవేశపెట్టిన అధికార పార్టీ పన్నిన కుట్రలు ను చేదించి విజయం సాధించామని వివరించడం జరిగినది.. ఈ సందర్భంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులకు కార్యకర్తలకు గౌరవ కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి ఇరువురు అభినందించి ప్రత్యేక ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలియజేశారు . మాజీ మంత్రి, ప్రస్తుత శాసనసభ్యులు కేటీఆర్ ని, సబితా ఇంద్రారెడ్డిని కలిసిన కార్పొరేటర్లు బొక్క రాజేందర్రెడ్డి, సిద్ధాల లావణ్య, బీరప్ప,సిద్ధలపద్మా అంజయ్య, రేఖ లక్ష్మణ్ ముదిరాజ్ మరియు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు..

## బెల్లంపల్లి రైల్వేస్టేషన్‌లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో శనివారం బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ని ఆకస్మితంగా తనిఖీ చేసినారు నేరాలు నియంత్రణ, గంజాయి అక్రమ రవాణా, వినియోగం నియంత్రణ ముందస్తు చర్యల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., (ఐజి), మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ పర్యవేక్షణ లో బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలోద్దీన్ , బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ రమేష్, తాళ్ళగురిజాల ఎస్ఐ నరేష్ కుమార్, ఆధ్వర్యంలో బెల్లంపల్లి రైల్వేస్టేషన్‌లో నార్కోటిక్ ట్రైనింగ్ స్నిఫర్ డాగ్ తో అధికారులు తనిఖీలు చేపట్టారు. స్టేషన్ పరిసరాలు, అనుమానాస్పద వస్తువులను పరిశీలించి తనిఖీలు నిర్వహించారు. సందర్భంగా పలువురు ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేసి వారి వివరాలను తెలుసుకున్నారు. పార్సిల్ ఆఫీస్, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్ ఏరియా తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రైల్వేస్టేషన్‌లో ఆగిన రైలు లలో స్టేషన్ పరిధిలో ఉన్న హెూటళ్లు తనిఖీ చేసి వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ...ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా పరిధిలో గంజాయి అనేది పూర్తి స్థాయిలో నిర్మూలన చేయడంలో భాగంగా ప్రత్యేక నిఘా ఉంటుంది అని దానిలో భాగంగానే ఈరోజు రైల్వే స్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని సిఐ తెలిపారు. గంజాయ్, డ్రగ్స్ వాడడం వల్ల వ్యక్తి నియంత్రణ కోల్పోయి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయడానికి అవకాశం ఉంటుంది కొంతమంది వ్యసనాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకుంటూ మత్తు కోసం అడ్డదారులు తొక్కుతూ జల్సా జీవితం కోసం సులభంగా డబ్బులు సంపాదించాలని అక్రమ మార్గంలో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతూ అమాయక యువతను చెడు మార్గాల వైపు మళ్ళించి గంజాయి కి బానిసలుగా చేస్తున్నారన్నారు. అలాంటివై వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ జిఆర్పి సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మున్సిపల్ కమిషనర్





ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

గత కొద్ది రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్ ఇరిగేషన్ కెనాల్ పైన నిర్మించుకున్నటువంటి ఇల్లు పెద్ద కొద్ది రోజుల నుండి చూస్తున్న వర్షాల కారణంగా కూలిపోవడం జరిగిందని,ప్రతి ఇంటిని పరిశీలించి ఎమ్మెల్యే, చైర్ పర్సన్ ఆదేశాల మేరకు బాధితులను మున్సిపల్ కార్యాలయంలోని పునరావాస కేంద్రానికి తరలించాలని అలాగే వారికి భోజన సదుపాయం ఇతరత్రావసతులు కల్పించాలని మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ ను ఆదేశించారు. అనంతరం రంగంపల్లి రాజీవ్ రహదారి వద్ద దెబ్బతిన్నటువంటి కల్వర్టును పరిశీలించి వర్షాల కారణంగా దెబ్బతిన్నటువంటి పైపులను తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని ఏఈ గారిని ఆదేశించారు రానున్న రెండు రోజులు అతి భారీ వర్షాలు ( రెడ్ అలర్ట్ ) ఉన్నందున పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శిథిల వ్యవస్థలో ఉన్నటువంటి ఇండ్లలో నివసించరాదని అట్టి ఇండ్లు ఏమైనా ఉన్నచో , ఇతరత్రా సమస్యలు ఉన్నచో 24ఐ7 మున్సిపల్ హెల్ప్ లైన్ నంబరకు ?? 63031 27484 ఫోన్ చేసి తెలియజేసినట్లయితే మా మున్సిపల్ సిబ్బంది మీకు అన్ని విధాల అందుబాటులో ఉంటారని అన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్,ఏఈ సతీష్ , జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్,టౌన్ ప్లానింగ్ సిబ్బంది శంకర్,భూమేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐ యం ఏ డాక్టర్లు వ్యతిరేకంగా మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్న గ్రామీణ వైద్యులు



ప్రజా గొంతుకన్యూస్ యాదాద్రి (ఆత్మకూర్ ఎం)

ఆత్మకూరు మండల కేంద్రంలోని పి ఎస్ గార్డెన్ లో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ , మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య మాట్లాడుతూ అర్హత లేని ఆర్ ఎం పి , పి ఎం పి , గ్రామీణ వైద్యులపై అక్కసుతో ఐ ఎం ఏ డాక్టర్లు మాకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న మాటలను తీవ్రంగా ఖండించారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , క్యాబినేట్ మంత్రులు , శాసన సభ్యులు , శాసన మండలి సభ్యులు మాపై ప్రేమతో మేము ప్రజలకు అందించే సేవలను గుర్తించి మాకు శిక్షణ ఇచ్చి గుర్తింపు పత్రాలు ఇస్తామని ముందుకు వచ్చిన సందర్భంలో వాళ్ళకి ఏమి అర్హత ఉంది అని వాళ్ళకి ప్రభుత్వం సర్టిఫికెట్ ఇవ్వొద్దు అని చెప్పడానికి వీళ్ళు ఎవరు అని ప్రభుత్వాన్నే దిక్కరిస్తున్న వీళ్ళ పైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు . నిత్యం గ్రామాలల్లో గ్రామీణ వైద్యులు డబ్బులు ఇచ్చిన ఇయ్యకున్న మానవత్వ హృదయంతో వారికి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులపై ఇంత కక్ష పూరితంగా వ్యవరిస్తున్న ఐ ఎం ఏ డాక్టర్ల పద్ధతి మార్చుకోవాలని డిమాండ్ చేశారు . గ్రామాలల్లో మీ కుటుంబ సభ్యులకు , మీ బంధువులకు ఇంటికి వచ్చి వైద్య సేవలు అందించే గ్రామీణ వైద్యుల కడుపు మీద కొట్టోద్దు అని గ్రామీణ వైద్యుల కుటుంబాలను రోడ్డున పడేయొద్దు అని వాళ్ళ ఉసురు పోసుకోవొద్దు అని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు బి ఎల్ నారాయణ గౌడ్,సుశ్రుత గ్రామీణ వైద్యులు ప్రసాద్ , రవి కిరణ్ , అంజిరెడ్డి , అచ్చయ్య , ఉపేందర్ , లక్ష్మణ్ , మల్లేష్ , ఎల్లారెడ్డి , నరేందర్ తదితరులు పాల్గొన్నారు .

## రుణమాఫీ సంబురాల్లో పాల్గొన్నమాజీ జడ్పిటిసి సభ్యులు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి



ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 20 చిక్కిరి.(శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం అన్నోజీ గూడా గ్రామం లో రైతు నేస్తం పథకం క్రింద కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రైతు రుణమాఫీ చేసిన శుభ సందర్భంగా.. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు డిల్లి కృష్ణ ఆధ్వర్యంలో "అన్నోజిగూడ" గ్రామం లో నిర్వహించిన రైతన్నల సంబరాలలో ముఖ్యఅతిధు లుగా మాజీ జెడ్.పిటీ సి లు బొక్క జంగారెడ్డి, మరియు ఏనుగు జంగారెడ్డి పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి టపాకాయలు పేల్చి ర్యాలీగా గ్రామం లో తిరగడం జరిగింది తర్వాత జరిగినకార్నర్ మీటింగ్ లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నం పెట్టే అన్నదాతలను రుణ విముక్తులను చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు మంత్రిమండలికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు ఈ దేశంలో రైతుల సంక్షేమం కోసం పని చేసే ఏకైక పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు..దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి రాష్ట్రంలో ఇక ముందు ఉండబోదని,ఈ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, రైతును రాజును చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు..రేషన్ కార్డు లేని రైతులకు కూడా రుణమాఫీ చేస్తామని రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు..లక్ష రూపాయల లోపు రుణాలు ఉన్న రైతులకు 6 వేల కోట్ల నిధులతో రైతుల రుణ ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసి మాఫీ చేయడం జరిగిందని,ఈ నెల ఆఖరులోగా రూ.1.50 లక్షల రూపాయల లోపు రుణాలు ఉన్న రైతులందరికీ మాఫీ చేస్తామని, ఆగష్టు 15 లోగా 2 లక్షల లోపు రుణాలు ఉన్న రైతులందరికీ మాఫీ జరుగుతుందని వివరించారు మహేశ్వరం నియోజకవర్గంలోని రైతులందరూ రుణమాఫీ పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు..ఈ కార్యక్రమం లో మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి,సీనియర్ నాయకులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్, అందుగుల సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు అనేమోని సుధాకర్, ఎడ్ల రాఘుమయ్య, అందుగుల రాములు, డిల్లి సాంభశివుడు. డిల్లి రామకృష్ణ, డిల్లి పరమేష్, డిల్లి యాదయ్య, గొరెంకాల యాదయ్య, డిల్లి మల్లేష్,డిల్లి రాములు, డిల్లి ఆనంద్,డిల్లి గిరి గ్రామసస్తుల తో పాటు మహిళ రైతులందరు సంతోషంగా పాల్గొనడం జరిగింది.

# అవినీతికి తావులేని పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్





మాటల ప్రభుత్వం కాదిది చేతల ప్రభుత్వం. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు .అవినీతికి తావులేని స్వచ్ఛమైన పాలనను ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎస్.వి.ఆర్ గార్డెన్ లో శనివారం రోజున పట్టణంలోని,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 59 మంది కళ్యాణ లక్ష్మి, 9 షాది ముబారక్ 68,07,888 /- లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్విరామంగా ప్రజల కోసం పనిచేస్తుందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు పరుస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు ఐదు లక్షలు రూపాయలు ఉన్న ఆరోగ్యశ్రీ ని 10 లక్షల రూపాయలకు పెంచామని 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ను అందిస్తున్నామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఇందిరమ్మ గృహాలు అర్హులైన ప్రతి ఒక్క నిరు పేదకు అందిస్తామని స్పష్టం చేశారు పది సంవత్సరాల కాలంలో హామీలే తప్ప అమలు చేసింది లేదని ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదని ప్రస్తుతం ఓ ఎమ్మెల్యే రైతు రుణమాఫీ పై అవాక్కులు చేవాక్కులు పేల్చడాని ఇప్పుడేమని సమాధానం చెప్తారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి పేదవారికి ఇల్లు నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని గత ప్రభుత్వం తమ కార్యకర్తలకే పథకాలను అందించిందని కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఇసుకను నిలిపివేసామని తెలిపారు. మాటలు చెప్పే ప్రభుత్వం కాదని చేతల్లో చేసి చూపిస్తామని అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని ఎక్కడ ఎవరికి ఏ ఆపద వచ్చినా తమకు ఫోన్ చేస్తే స్పందిస్తామని గ్రామాలలో సైతం తమ నాయకులు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందిస్తారని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, మినిపల ప్రకాష్ రావు, ధన్నాయక్ దామోదర్ రావు, చిలుక సతీష్, వేగోలం అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్, జానీ,మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కౌన్సిలర్లు మమ్మద్ నిషాద్ రఫీక్, చింతల సునీత రాజు, దున్నపోతుల రాజయ్య, ఆర్డీవో గంగయ్య, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లతో పాటు లబ్ధిదారులు, పలువురు పాల్గొన్నారు.

# రాజ్ భవన్

## గవర్నర్ సిపి రాధాకృష్ణను కలిసాం కేటీఆర్



రాజ్యాంగంపై జరుగుతున్న దాడిని గవర్నర్కు వివరించాం.

ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జూలై 20 (చిక్కిరి శ్రీకాంత్)

నిరుద్యోగ యువత, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చలేదు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలు ఇప్పుడు తుంగలో తొక్కారునిరుద్యోగులపై దాడులు కేసులు దాడులు జరుగుతున్నాయిఒక భయానక వాతావరణాన్ని హైదరాబాదులో సూచించింది ప్రభుత్వంప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోని జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పారుమొదటి సంవత్సరంలోని రెండు లక్షలు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చింది ప్రభుత్వంగతంలో భర్తీ చేసిన 30000 ఉద్యోగాలు కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లు ఉద్యోగాలు మాత్రమేజాబ్ క్యాలండర్ ఉంటే ఇస్తామని హామీ నిలబెట్టుకోలేదుసిటీ సెంటర్ లైబ్రరీలో ఉన్న విద్యార్థులను నేర్చుకొచ్చి అరెస్టులు చేశారుహోమ్ శాఖ కార్యదర్శి నీకు పిలిచి మాట్లాడుతానని గవర్నర్ చెప్పారుప్రభుత్వాన్ని అడుగుతానని గవర్నర్ తెలిపారురాష్ట్రంలో జరుగుతున్న రాజ్యాంగ ఖననంపై గవర్నర్కు ఫిర్యాదు చేశాంపార్టీ ఫిరాయింపులపై ఆయనకు ఫిర్యాదు చేశాంపదిమంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంది తేదీలతో సహా గవర్నర్కు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఫిర్యాదుఒక పార్టీ గుర్తు మీద గెలిచి ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి మరో పార్టీ గుర్తుపై ఎంపీగా పోటీ చేసిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పై గవర్నర్కు వివరించాంఈ రెండు అంశాలపై గవర్నర్కు సుదీర్ఘంగా తమ అభ్యర్థన వినిపించాంఎన్నికలపై ప్రోటోకాల్ ఉల్లంఘన కూడా జరుగుతుందిమిమ్మల్ని ఎవ్వరికి కూడా కనీసం నియోజకవర్గాల్లో గౌరవం దక్కడం లేదుదేశవ్యాప్తంగా ఉన్న ముఖ్య నేతలందరినీ ప్రభుత్వ పెద్దలందరినీ కూడా కలుస్తాంరాజ్యాంగాన్ని పట్టుకొని రాహుల్ గాంధీ చెబుతున్న మాటలను తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కుతుందిఅవసరమైతే రాష్ట్రపతిని కూడా కలిసి ఈ విషయంపై వివరిస్తాం

# వర్ష కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి .ఎస్.ఐ.శ్రావణ్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ /సుల్తానాబాద్





సుల్తానాబాద్ మానేరు పరిసర ప్రాంత గ్రామాలైన గొల్లపల్లి,గర్రేపల్లి,బొంతకుంటపల్లి, నీరుకుల్లా,గట్టేపల్లి,కదంబాపూర్, తొగర్రాయి, మంచిరామి, మిగతా గ్రామాల చెరువుల మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్లొద్దని, గత రెండు రోజులుగ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్ళవద్దని ఎస్సై శ్రవణ్ కుమార్, సూచించారు. శనివారం మండలంలోని పలు లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. నిండుగా ప్రవహిస్తున్న మానేరు వాగు తో పాటు చెరువులు, కుంటలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ, వర్షాకాలం నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, వర్షాల వల్ల నీరు నిలిచిన గుంతల వద్ద జాగ్రత్తలు పాటించాలని నీటి అడుగున గుంత లోతు ఎక్కువ ఉండటం వల్ల గానీ, భూమి తడిసి మెత్తగా ఉండటం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటి వద్ద, పని ప్రదేశాల్లో కరెంట్ వైర్లతో, తడిసిన స్విచ్ బోర్డులతో జాగ్రత్తగా ఉండాలని వర్షంతో గోడలు తడిసి ఉండటం వల్ల ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువ ఉంటాయని, నిత్యం మీరు గమనించే పరిసరాలే అయినా.వానలు పడుతున్నందున మరింత అప్రమత్తంగా ఉండాలని . ముఖ్యంగా బర్ల కాపర్లు, జాలర్లు ఎట్టి పరిస్థితుల్లో లోతట్టు ప్రాంతాల్లో పర్యటించ వద్దని సూచించారు. రైతులు వ్యవసాయ బావులు, కుంటలను జాగ్రత్తగా పరిశీలించి వ్యవహరించాలని సూచించారు. అవసరం ఉంటే తప్ప వర్షంలో బయటకి రావద్దని కోరారు. వర్ష కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకొని ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా ప్రజలందరూ సహకరించాలని అన్నారు.ఇంకా రానున్న రెండు మూడురోజులు బారీగా వర్షం కురిషే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# ప్రభుత్వ యంత్రాంగాల ఉదాసీనత

## ప్రమాదంలో ప్రజారోగ్యం

బలహీనవర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షులు న్యాయవాది మోతే రాజలింగ్



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో శనివారం బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది మోతే రాయలింగు సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వర్షాకాలం వచ్చిందంటే... దోమలు వణుకు పుట్టిస్తాయని, పారిశుద్ధ్య లేమికి తోడు, ప్రభుత్వ యంత్రాంగాల ఉదాసీనత కారణంగా దోమల సంతతి ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతోందన్నారు. దాని నివారణకు గట్టి చర్యలు చేపడితేనే ప్రమాదం తప్పుతుందని తెలంగాణ బలహీన వర్గాల జూన్ సెప్టెంబర్ మధ్య కాలంలో ఆసుపత్రులు ఎక్కువగా జ్వర పీడితులతో కిక్కిరిసిపోతాయన్నారు. వారిలో చాలామంది పేదలు మధ్యతరగతి బలహీన వర్గాల ప్రజలే కావడంతో వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్సలకు అప్పు చేయాల్సి వస్తుంది అన్నారు.దోమల ద్వారా వ్యాపించే వ్యాధులలో అత్యంత ప్రమాదకరమైన వ్యాధిడెంగ్యూ అని,అది అత్యంత వేగంగా విస్తరించడం ఆందోళన కలిగించేఅంశం అన్నారు. పారిశుద్ధ్య చర్యలలో అలవిమాలిన నిర్లక్ష్యంతో పాటు, భూతాపము పెరగడమూ ఇందుకు కారణమని ప్రపంచ ఆరోగ్య సంస్థ లోగడ హెచ్చరించిందన్నారు. ప్రధాన కారణం పారిశుద్ధ్య లేమి. ఇప్పటికీ పల్లెలు, పట్టణాలల్లో మురుగునీటి పారుదల వ్యవస్థలు లేవని ఆయన అన్నారు.మురుగు కాలువలు నిర్మించిన, వాటిని సరిగ్గా నిర్వహించడం లేదన్నారు. మురుగు నీటి పారుదల వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. సిద్దిపేట జిల్లాలోని ఇబ్రహీంపూర్ ను అందరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దోమలు లేని గ్రామంగా ఇబ్రహీంపూర్ 2015లో గుర్తింపు పొందిందన్నారు. అక్కడ వందశాతం ఇంకుడు గుంతల నిర్మాణంతో పారిశుద్ధ్య సమస్యను అధిగమించిన తీరు స్ఫూర్తిదాయకమన్నారు. అదే స్ఫూర్తితో, ప్రభుత్వాలతోపాటు ప్రజలు కూడా వ్యవహరిస్తేనే దోమకాటునుండి ప్రాణానికి రక్షణ లభిస్తుందన్నారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు న్యాయవాది మోతే రవికుమార్, సభ్యుడు చండి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేయాలని

# చేతులెత్తి మొక్కిన కుటుంబం

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి (ఆత్మకూర్ ఎం)



ఆత్మకూరు మండల పరిధిలోని కొరటికల్ గ్రామానికి చెందిన కుమ్మరికుంట్ల సంతోష్ హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు . ఈ సందర్భంగా కుమ్మరికుంట్ల సంతోష్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం సంతోష్ ఆరోగ్యం బాగా క్షీణించిందని మెరుగైన వైద్యం కోసం డబ్బులు బాగా ఖర్చు ఆయుతున్నాయని మాది బీద కుటుంబం పెద్ద మనసు చేసుకొని దాతలు ఆర్థిక సహాయం చేయాలని చేతులెత్తి మొక్కారు . ఎవరైనా దాతలు అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వారి 6304392743 నెంబర్ కి ఫోన్ పే , గూగుల్ పే నెంబర్ కి డబ్బులు పంపించగలరని విజ్ఞప్తి చేశారు . కుమ్మరికుంట్ల సంతోష్ కి తాజా మాజీ ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ , మురారిశెట్టి సురేష్ గుప్తా తదితరులు తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా నిలిచారు .

# ఘనంగా 75వ వన మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని బంగారుగడ్డ తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల%ం%కళాశాలలో

75,వ వన మహోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా మొక్కలు నాటడం జరిగింది. ఇంటింట మొక్కలు పెంచుదాం. ఊరంతా పచ్చదనం నింపుదాము అనే నినాదంతో విద్యార్థులతో కలిసి ర్యాలిగా వెళ్ళారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్,వెంకటేశ్వర నాయక్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్,బండమీది మల్లేష్, కొయ్యాడ సైదులు, ఉబ్బు వెంకటయ్య, తాడూరి పరమేష్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, అంతటి బాలరాజు, స్కూల్ ప్రిన్సిపాల్ సరోజినీ,ఎస్ఎంసి చైర్మన్ చింతల సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# త్రినిటి విద్యా సంస్థ లో ఇంటర్నేషనల్ మూన్ డే

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



జాబిల్లిపై పరిశోధనలో భాగంగా మొట్టమొదట మానవులు జాబిల్లి (చందమామ)పై అడుగుపెట్టిన నీల్ ఆర్మ్స్ట్రాంగ్,హెడ్విన్ బస్ ఆల్డ్రిన్ జూలై 20వ తారీకు 1969 సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రం లోని త్రినిటీ విద్యాసంస్థలు ప్రపంచ చందమామ(జాబిల్లీ) ఇంటర్నేషనల్ మూన్ డే సందర్భంగా నిర్వహించిన బ్లూ డే కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అంతరిక్ష ప్రయాణ దుస్తులలో కాస్ట్యూమ్స్ అందరినీ ఆహ్లాద పరిచారు ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయని ఉపాధ్యాయులందరూ నీలి రంగు దుస్తులలో వచ్చి నీలిరంగు గాలి బుడగలు నీలిరంగులో (ఆకాశం) పాఠశాల ఆవరణను అలంకరించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల గారు మాట్లాడుతూ బాల బాలికలను ఉద్దేశించి ప్రతి ఒక్కరూ చందమామనే కాక అన్ని గ్రహాలను విహరించాలని ఆ దిశగా ప్రయోగాలు జరగాలని ఆశిస్తూ నీలిరంగు ప్రశాంతతకు ప్రేరణ విశాలమైన ఆకాశం లాంటి హృదయము కలిగి ఉండాలని జీవకోటి మనుగడ ఆకాశం వర్షిస్తేనే జరుగుతుందని ఉద్బోధించారు ఇట్టి కార్యక్రమాన్ని సంస్థల చైర్మన్ %ఖఎదీ% కృష్ణా రావు గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు లోవ కుమారి,భార్గవి, సుమలత కరుణ,మౌనిక,వనజ తదితరులు పాల్గొన్నారు

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన దుద్దిల్ల శ్రీధర్ బాబు

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై20 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 38 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి ఐటి మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తో కలిసి పాల్గొన్న మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి



## ప్రోటోకాల్ ఉల్లంఘన పై గవర్నర్ రాధాకృష్ణన్ కలిసిన బిఆర్ఎస్ నాయకులు

ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై20 (చిక్కిరి శ్రీకాంత్)

పార్టీ ఫిరాయింపులు,ప్రోటోకాల్ ఉల్లంఘనలు నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చని అంశంలో గవర్నర్ రాధాకృష్ణన్ ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులతో కలిసి పిర్యాదు చేసిన మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ..



## మహిళా చైర్మన్ పదవి చేపట్టిన నేరెళ్ల శారద గౌడ్ ను సన్మానించిన నోముల సిద్దు గౌడ్



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి (ఆత్మకూర్ ఎం)

ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన గౌడ కంఠమ్ జాతీయ మాస పత్రిక ఎడిటర్ నోముల సిద్దూ గౌడ్ హైదరాబాద్ లో మహిళా కమిషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన నెరేళ్ల శారదా గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా నోముల సిద్దూ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు పెద్ద పీట వేయాలని మహిళా కమిషన్ మహిళలకు రక్షణ కవచం లాగా అండగా ఉండాలని కోరారు .

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన దుద్దిల్ల శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 20(చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐటి, పరిశ్రమల శాఖ మరియు రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు బడంగ్ పేట్ మున్సిపల్ కార్యాలయం వద్ద చౌరస్తాలో సుమారు 38 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన శిలఫలకాన్ని లిమేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తో కలిసి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన రుణమాఫీని ప్రజలు, రైతులు హర్షిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు, టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, అడిషనల్ కలెక్టర్ భూపాల్ రెడ్డి, ఆర్డీవో సూరజ్ కుమార్, డిసిసి అధ్యక్షుడు, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పోరేషన్ లోని కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## విజయవంతమైన అమ్మ మాట- అంగన్ వాడి బాట కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలోగల అంగన్వాడి సెంటర్-1 నందు టీచర్ ఉయ్యాల భారతి ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టీచర్ భారతి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన ప్రోగ్రాం మన గ్రామ పెద్దలు సమక్షంలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజుపాలెం పిఎసిఎస్ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి వెంకటాపురం ఎంపీపీ ఎస్ స్కూల్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చెరుకుమల్లి నిర్మల ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడిపుడి వీరయ్య చౌదరి గ్రామ పెద్దలు కర్నాటి సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ మరియు గ్రామీణ వైద్యులు మేకల రమేష్ నరాల గోపాల్ రెడ్డి గొల్లమందల వెంకటేశ్వరావు అంగన్వాడి సెంటర్ -2 టీచర్ గౌర్రాజు వరలక్ష్మి ఆశా వర్కర్లు ఎస్.కె సునీత వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఆలీస్ ఇంటర్ నేషనల్ మినిస్ట్రీస్ తెలంగాణ అధ్యక్షులు గా బిషప్ దుర్గం ప్రభాకర్

### ఫౌండర్ చైర్మన్ ఆలీస్ మద్దినేని ఆస్ట్రేలియా

ప్రజా గొంతుక న్యూస్,సూర్యాపేట: పట్టణ కేంద్రం నాలుగో వార్డు, ఖాసీంపేట నందు బేతెస్థ మినిస్ట్రీస్ 17 వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం నందు ముఖ్య అతిథి గా ఆలీస్ ఇంటర్ నేషనల్ మినిస్ట్రీస్ మెల్ బోర్న్ - ఆస్ట్రేలియా,సంస్థ ఫౌండర్ చైర్మన్ సిస్టర్ ఆలీస్ మద్దినేని పాల్గొని ఆ యొక్క సంస్థను ఇండియా లో ప్రారంభోత్సవం చేసి, బిషప్ దుర్గం ప్రభాకర్ ను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా ప్రకటించారు.ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పచెప్పిన అంతర్జాతీయ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, సామాజిక అభివృద్ధి కొరకు నా వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం నకు ప్రసంగికులుగా పాస్టర్ సి. హెచ్. డేవిడ్ న్యూ కవనేంట్ చర్చ్ బాపట్ల, పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్ ఆంధ్ర -తెలంగాణ రాష్ట్రాల కో -ఆర్డినేటర్, బ్రదర్ ఇమ్మానియెల్,బిషప్ జాన్ కాంతారావు,సూర్యాపేట పట్టణ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, రెవ. డా. పంది మార్క్,పాస్టర్ ఉటుకూరి రాజు,రెవ. నంగునూరి జాన్సన్, పరంజ్యోతి, తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షులు బ్రదర్ మందుల బాబు రావు, పాల్వాయి అజయ్, వల్లెపు సురేష్, కొమ్ము హెూసన్నా తదితరులు పాల్గొన్నారు.







పుట్టినరోజు శుభ సందర్భంగా

## కేటీఆర్ ను కలిసిన ప్రవీణ్ నాయక్

### జన్మదిన శుభ సందర్భంగా కల్వకుంట్ల తారక రామారావు ఆశీర్వాదం తీసుకున్న ప్రవీణ్ నాయక్

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, చౌడాపూర్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామ నివాసి వాల్యా నాయక్ తండా వాస్తవ్య డు చౌడపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి నేనావత్ ప్రవీణ్ నాయక్ తన పుట్టినరోజు శుభ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ని కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది, ఈ సందర్భంగ లినేనావత్ ప్రవీణ్ నాయక్ మీడియా ద్వారా మాట్లాడుతూ. కేటీఆర్ నన్ను దగ్గరకు పిలిచి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారని సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలని ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా అదరకు బెదరకు లి నెక్స్ట్ వచ్చేది మన ప్రభుత్వమే అని లిప్రవీణ్ నాయక్ కు భరోసా ఇవ్వడం జరిగిందని సోషల్ మీడియా ద్వారా నేనావత్ ప్రవీణ్ నాయక్ తెలియపరిచారు.



# కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ త్యాగం, కృషి కొనసాగించాలి.

**ప్రజా గొంతుక జూలై 20 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి**



ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామంలో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ 50 ఏళ్ళ విప్లవోద్యమం లో ప్రజల కోసం ఎనలేని త్యాగం చేశారని,ఆయన నమ్మిన సిద్ధాంతం సోషలిజం కోసం కార్యకర్తలు,ప్రజలు పోరాడాలని సిపిఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చెల రంగారెడ్డి,జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం శనివారం పిలుపునిచ్చారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్,ఎక్స్ ఆఫీషియో మెంబర్,పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు అకాల మృతికి చిత్ర పటానికి పుష్పగుచ్చాలుంచి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సంస్మరణ సభనుపార్టీ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది.హాజరైన కార్యకర్తలు అమరుడు రాయల చంద్రశేఖర్ కు ఘనంగా నివాళులార్పించారు. ఈ సందర్భంగా కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ,కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ బాల్యం నుండే ఆయన గారి పెదనాన్న రాయల వెంకట నారాయణ,సోదరుడు రాయల సుభాష్ చంద్రబోస్ బాటలో నడిచాడని,ఆనాటి నుండి నేటి వరకు 50 ఏళ్ల పాటు విప్లవొద్యమంలో కొనసాగడని తెలిపారు.1972లో ఖమ్మంలో ఎస్సార్ అండ్ బీజేఎన్ఆర్ కళాశాలలో విద్యార్థి సంఘ ఎన్నికలలో సహాయ కార్యదర్శిగా గెలిచి,పిడిఎస్యు లో ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని ఆయన తెలిపారు.1975లో ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితం గడిపి పార్టీ ఇచ్చిన పనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో దలాలలో పనిచేస్తూ పో డుభూముల కోసం పోరాటాలు చేశాడని ఆయన అన్నారు.పార్టీ ఇచ్చిన బాధ్యతల ప్రకారం ఖమ్మం,వరంగల్,పశ్చిమగోదావరి గుంటూరు,హైదరాబాద్ జిల్లాలలో బాధ్యతలు నిర్వహించాడని వారు తెలిపారు.ఎన్నో ఎన్కౌంటర్లో నుండి తప్పించుకున్నాడని,ఎల్లన్న ఎన్కౌంటర్ సందర్భంగా కూడా ప్రజలకి ధైర్యం చెప్పి నిలబెట్టాడని,ముఖ్యంగా ఇల్లందు ప్రాంతంలో చెరగని ముద్ర వేశారని ఆయన తెలిపారు.కాచన పల్లి,ముస్మి ఎన్కౌంటర్లో ఐదుగురు అమరులు చనిపోయినప్పుడు ప్రజలను నిలబెట్టరని వారు చెప్పారు.కామ్రేడ్ చంద్రశేఖర్ అన్న నమ్మిన సిద్ధాంతం కోసం ఆశయాల కోసం ప్రజలు కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపుడి రాము,నూపా భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్,నిమ్మల రాంబాబు,టీ దుర్గమ్మ, డివిజన్ నాయకులు ములకలపల్లి మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ గోనెల రమేష్, పూనెం రమేష్,పాత గంగారం ఎంపిటీసి మడకం విజయ యర్రగొర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.


# గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతికి సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలో శనివారం డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు తెలంగాణ రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ చైర్మన్ గా ఇటీవల నియమితులైన కోట్నాక తిరుపతి ని శాలువతో ఘనంగా సన్మానించినారు అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నిరంతరం గిరిజన పట్ల పోరాటం చేసిన తిరుపతికి కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించిందని ఈ ప్రాంత ప్రజలకి గిరిజనులకి నిధులు తీసుకొచ్చి సహకారం అందించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు



# వరద జాగ్రత్తలు పాటించాలి. పొదెం వీరయ్య

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గోదావరి వరదలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా జిల్లా అధికార యంత్రాంగం వరదలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య పేర్కొన్నారు. భద్రాచలం పట్టణంలోకి వరద నీరు రాకుండా కరకట్ట స్లూయిస్ లను పటిష్టంగా ఉంచాలని,మోటార్లు,ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.జిల్లా అధికార యంత్రాంగం గోదారి పరివాహక ప్రాంత ప్రజలనుఅప్రమత్తంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నిత్యవసరవస్తువులను అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా ఆయా గోదావరి ప్రభావిత ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వివిధ టాబ్లెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ లను కూడా అయప్రాంతాల్లో ఉంచాలని పేర్కొన్నారు.ఎట్టి పరిస్థితుల్లో కూడా పశువులను గోదావరిదాటించవద్దని,మనుషులు కూడా వాగులు,వంకలు దాటవద్దని, చేపలు పట్టడానికి వెళ్లడం,ఈత కొట్టడం తదితర వాటిని ఆపివేయాలని,గోదావరి పొంగుతున్న నేపథ్యంలో తగు రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఎంతటి పెద్ద వరదలు వచ్చినా,ప్రజలను అన్ని విధాల ఆదుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎవరు కూడా బయోందనులకు గురికావలసిన అవసరం లేదన్నారు.

# ఉపాధ్యాయ వీడుకోలు కార్యక్రమంలో పాల్గొన్న సందీప్

## నెమత్ నగర్ యూత్ అధ్యక్షుడు సందీప్



**ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)**

పరిగి నియోజకవర్గ పరిగి పట్టణ కేంద్రంలో నామత్ నగర్ ఉపాధ్యాయ వీడుకోలు సమావేశ వేడుకల్లో పాల్గొన్న నెహ్మత్ నగర్ యూత్ అధ్యక్షుడు సందీప్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బోధన విద్యార్థుల భవిష్యత్తులో ఎంతో ఎదుగుదలకు కృషి చేస్తుందని ఉపాధ్యాయులు వీడ్కోలు చెబుతుంటే ఎంతో బాధాకరంగా ఉందని ఇలాంటి ఉపాధ్యాయులు ఉన్నత శిఖరాలు ఎక్కి విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులు అవ్వాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

# రైతు బాంధవుడు రేవంత్ రెడ్డి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కొందుర్గు మండలంలో రైతు రుణమాఫీ సంబరాలు**

**మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**సంబరాలకు హాజరైన మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి**

**ప్రజా గొంతుక /జులై 20/రంగా రెడ్డి జిల్లా బ్యూరో**





ఇచ్చిన మాట ప్రకారం ప్రతిపక్షాలు అనే విధంగా అనుకున్న సమయంలో కన్నా ముందే రైతులు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించడం ఎంతో సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర రైతాంగం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలంలో రైతు రుణమాఫీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, మాజీ ఎంపిపి శివ శంకర్ గౌడ్, మైనార్టీ యువ నాయకుడు అక్రమ్, సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి తదితర మాజీ ఎంపీటీసీలు సర్పంచులు పార్టీ శ్రేణులు తదితరులు భారీ ఎత్తున హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే శంకర్ చిత్రపటాలకు రైతులు పాలాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజల కోసం సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలను ప్రకటించడం జరిగిందని, ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ సభలో రాహుల్ గాంధీ 2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పినట్లుగానే నేడు రుణ మాఫీ చేశారన్నారు. రైతు బాంధవుడు, రైతు సమస్యలు ఎరిగిన వాడు.. రైతు కష్టాలను దగ్గరుండి చూసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు సంబందించిన పంట రుణాలను అది కూడా ఏకకాలంలో రూ.2లక్షల రుణ మాఫీ చేసి రైతు బాంధవుడిగా మారిన నాయకుడు రేవంత్ రెడ్డి ఒక్కరేనన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే కొన్నీ గ్యారెంటీలను అమలు చేశామని అన్నారు. ప్రతి రైతు కళ్లల్లో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. ముందుగా రూ.లక్ష వరకు రుణ మాఫీ చేయడం జరిగిందని, ఈ నెలాఖరు వరకు 1.5 లక్షలు, ఆగస్టు 15 నాటికి మొత్తం 2 లక్షల రుణ మాఫీ చేయడం జరుగుతుందన్నారు. రుణ మాఫీ చేసిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవవంత్ రెడ్డిలకు రాష్ట్ర ప్రజలంతా రుణ పడి ఉంటారని అన్నారు..

# రుణమాఫీతో ప్రతిపక్ష నాయకుల నోళ్ళు మూతపడ్డాయి..

## కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- కాంగ్రెస్ పార్టీ చెప్పింది చేస్తాం%ొ% చేసి చూపెడతామని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ తెలిపారు. మహాదేవపూర్ గ్రామంలో ఎడ్ల బండి ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సైదులు తో కలిసి సమావేశంలో మాట్లాడారు. రుణమాఫీతో ప్రతిపక్ష నాయకుల నోళ్ళు మూతపడ్డాయని పేర్కొన్నారు. 6 గ్యారంటీలను పక్కాగా అమలు చేసే బాధ్యత తమదని అన్నారు. 7 నెలల నుంచి ప్రతిపక్షాలు ప్రతి పనికి అడ్డుపడుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో ఫ్రీ బస్సు, ఆరోగ్య శ్రీని విజయవంతంగా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. రుణమాఫీపై కేటీఆర్, బండి సంజయ్ అబద్ధాలు చెబుతున్నారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక లక్ష కూడా మాఫీ చేయలేదని.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని పట్టించుకోలేదని అయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల వద్దకు ఎమ్మెల్యే

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం అశోక్ నగర్ కొత్త కాలనీ లో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజ సమస్యలు ఉన్నాయని మండల నాయకులు తెలియజేయగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్లి కాలనీలో పర్యటన చేయాలని తెలపగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కాలనీలో పర్యటించారు.కాలనీలో డ్రైనేజ్ సమస్యలు ఉన్నాయని, కరెంటు పోల్స్ లేక వీధి దీపాలు లేక ఇబ్బందులు ఉన్నాయని తెలియజేశారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అధికారులకు వారి సమస్యలను తెలిపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.వెంటనే స్పందించి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి ప్రజలు నీరాజనం పలికారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్ కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, చింతాడి చిట్టిబాబు,మామిడి పుల్లారావు,భీమవరపు వెంకటరెడ్డి, చెగొండి శ్రీనివాస్, ఒగ్గే రమణా,యూత్ నాయకులు గాడి విజయ్,మాచినేని భాను, పుల్లగిరి నాగేంద్ర,బెతంపుడి భరత్,పిట్టల రాజు,జమిర్ మహిళ నాయకురాలు సాయి కుమారి,పిట్టల లక్ష్మి కాంతం తదితరులు పాల్గొన్నారు.



# ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

## వలిగొండ ఎస్సై డి మహేందర్

వలిగొండ.జులై 20 ప్రజా గొంతుక ప్రతినిధి

గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ కాల్స్ లో మభ్యపెట్టి మీకు సంబంధించిన వ్యక్తులు. పట్టు పడ్డారని లేదా మీకు కొరియర్ ద్వారా వస్తువులు వచ్చాయని ఎవరైనా పోలీసుల ఫోటో ఫోన్ డిపి లో పెట్టుకొని ఫోన్ చేస్తే అలాంటి వారి కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని నమ్మి మీ ఆధార్ నెంబర్ ఓటిపి నెంబర్ బ్యాంకు ఖాతా నెంబర్ చెప్పినట్లయితే మోసం పోతామని అలాంటి ఫోన్ కాల్స్ వచ్చినట్లయితే వెంటనే మీకు అందుబాటులో ఉన్న. పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు



# సనత్ నగర్ ఇన్స్పెక్టర్ పురెందర్ రెడ్డి సస్పెండ్

ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 20 (చిక్కిరి శ్రీకాంత్)

సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సైబరాబాద్ సిపి

పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన మహిళ పట్ల అసభ్య చాటింగ్

సైబరబాద్ సిపిను ఆశ్రయించిన బాధితురాలు

సిఐ చేసిన చాటింగ్ సీపికి చూపించిన బాధితురాలు

అందంగా ఉన్నావు, చెప్పిన ప్లేస్ కి రావాలి అంటూ సిఐ మేసేజ్ లు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



గోపాల్ పేట:- మండల కేంద్రంలో చేన్నగల శ్రీనివాసులు (40) కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు హైదరాబాదు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు ఈ విషయం గోపాల్పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు ఉమ్మడి మండల ఇన్చార్జి సత్యశీలా రెడ్డి ద్వారా మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు గోపాల్పేట్ టౌన్ అధ్యక్షుడు శివన్న, ఉపాధ్యక్షుడు నాగశేషు యూత్ అధ్యక్షుడు బాలపీరు చంద్రశేఖర్ మేస్త్రి బాలయ్య, కేతపెల్లి వెంకటయ్య, కొంకి రమేష్ శాంతయ్య మెకానిక్ శంకర్, మేస్త్రి శివ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# వికారాబాద్ జిల్లాలో దొంగ నోట్ల ముఠా అరెస్ట్

## నకిలీ నోట్ల దొంగల ముఠా గుట్టురట్టు

రూ.7.95, లక్షలు స్వాధీనం

వివరాలు వెల్లడించిన వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

నలుగురు నిందితుల అరెస్ట్ రిమాండ్

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



వికారాబాద్ జిల్లాలో దొంగ నోట్ల ముఠాను అరెస్ట్ చేసి వారి వద్ద 7. 95 లక్షల నకిలీ 500 నోట్లను స్వాధీనం చేసుకున్నట్టు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు శనివారం ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు తాండూర్ పట్టణం అయ్యప్ప కాలానికి చెందిన చంద్రప్ప వద్ద తనిఖీలు చేయగా ఆయన వద్ద రూపాయలు 45 వేల నకిలీ 500 నోట్లు లభ్యమయ్యాయని ఆయనను విచారించగా మరో ముగ్గురు జగదీష్ వెంకటరమణ శివకుమార్లు ఈ మూటలు ఉన్నారని తెలుపడంతో హైదరాబాదులో ఓ అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న వారిని పట్టుకోగా వారి వద్ద రూపాయలు 7.50 లక్షలు సిపియ ప్రింటర్ పేపర్లు, మానిటర్, రిబ్బర్, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని, నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు హైదరాబాదులో పట్టుకున్న నిందితులపై గతంలో ఆయా పోలీస్ స్టేషన్లలో నేర చరిత్ర ఉందని డబ్బులు ఎక్కడ ఎక్కడ బయట మార్కెట్లోకి పంపించారని విచారణలో తెలుసుకుంటామని తెలిపారు, దొంగ నోట్ల ముఠాను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి సిఐ సంతోష్ కుమార్ ఎస్సైలు రాములు పోలీస్ సిబ్బందిని అభినందించి రివార్డులు అందజేశారు.

### ఇంటర్నేషనల్ వైశ్యాస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో
## బెస్ట్ బ్లడ్ డోనర్ మోటివేటర్- 2024 అవార్డు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి(పండు)// వెంకటాపురం



ఇంటర్నెషనల్ వైశ్యస్ ఫెడరేషన్ (%×ఎఫీ%) ఆధ్వర్యంలో బెస్ట్ బ్లడ్ డోనర్ %డ% మోటివేటర్–2024 అవార్డు ఫన్షన్ ను హైదరాబాద్ లోని ముషీరాబాద్ వైశ్య హెూటల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నుంది ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్, వెంకటాపురం మండలానికి చెందిన చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చిడెం సాయి ప్రకాష్ చేస్తున్న సేవలను గుర్తించి రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ మరియు ముషీరాబాద్ శాసనసభ్యులు గోపాల్ గారు ముఖ్య అతిధులుగా వచ్చింది రక్తదాతలను సన్మానించి సర్టిఫికెట్ మరియు షీల్డ్స్ అందించటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య కేంద్రం అధ్యక్షులు రాష్ట్ర జిల్లా అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఎన్నుకోబడిన స్వచ్ఛంధ సేవా సంస్థలు మరియు రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

## వరద పెరుగుతున్న నేపథ్యంలో
## కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని గోదావరి వరదలు అంతకంతకు పెరుగుతున్నందున వరద ముంపునకు గురి అయ్యే ప్రాంతాలలోనీ సమస్యలు తెలియజేయడానికి ఐటీడీఏ కార్యాలయంలో భారీ వర్షాలు, వరదలు 2024 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన గ్రామాలలోని వరద ముంపునకు గురి అయ్యే ప్రజలు ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయాలని అలాగే గ్రామాలలోని ఎవరైనా ప్రజలు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం 7995268352, సబ్ కలెక్టర్ కార్యాలయం 08743-232444, మరియు 7981219425 వరదల కంట్రోల్ రూమ్ నంబర్లకు ఫోన్ చేసి సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు.





## అటవీ గ్రామాలను
## చుట్టుముడుతున్న వాగులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల అటవీ గ్రామాలను చుట్టుముడుతున్న వాగులురెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చర్ల మండలంలోని గ్రా మాలను వాగులు చుట్టు ముడుతున్నాయి. కుర్నపల్లి పంచాయతీ పరిధిలోని రామచంద్రాపురం గ్రామం జల దిగ్బంధంలో చిక్కుకుంది. గ్రామం చుట్టూ వాగులు కమ్మేయడంతో బాహ్య ప్రపంచంతో ఆ గ్రామానికి సంబంధాలు తెగిపోయాయి. కుర్నపల్లి రామ చంద్రాపురం మధ్యలో వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ప్రజలు ప్రభుత్వంగా
ఉండాలని అధికారులు సూచించారు.



## మాటూరుపేట పి ఎహె సి
## నందు నార్మల్ డెలివరీ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరువు పుల్లారావు

మధిర మండలం మాటూరు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందువైద్యాధికారి డాక్టర్ ఎహె వీరబాబు మరియు స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ రజిని ఆధ్వర్యంలో నిదానపుర%శీ% గ్రామానికి చెందిన నల్లగట్ల కావేరి%ఉ/శీ% జోజి బాబు కి రెండవకాన్పు నార్మల్ కాన్పు చేయడం జరిగింది. ఈ కాన్పులో వారికి పాప పుట్టినది. తల్లి,బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. పుట్టిన పాప 3.25%నె్రౖ% బరువుతో ఆరోగ్యవంతముగా పుట్టినది. పుట్టిన వెంటనేతల్లిపాలు పట్టించడం జరిగింది. వ్యాధినిరోధక టీకాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నిదానపురం గ్రామస్తులు వైద్యులు మరియు వైద్య సిబ్బందిని అభినందించినారు..



## మత్స్య సంఘాల అభివృద్ధి కి అధిక నిధులు కేటాయించాలి

### పాశం సంజయ్ బాబు మత్స్య సహకార సంఘాల జిల్లా అద్యక్షులు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సమాఖ్య సంస్థ చైర్మన్ గా ఎన్నికైన మెట్టు సాయి కుమార్ ని కలిసి శుభాకాంక్షలు అదే విధంగా వారి జన్మదిన సందర్భంగా కలిసి అభినందనలు తెలియజేసిన యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్య సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ పాశం సంజయ్ బాబు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని మత్స్య కారుల సమస్యలు పరిష్కరించాలని మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలని అదేవిధంగా మత్స్యకారుల సంఘాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే స్కీములని త్వరితగతిన సొసైటీలకు చెందే విదంగా కృషి చేయాలని వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్లు బోయిని ఝాన్సీ,కరే రమేష్, రాచకొండ అనిల్,ఏలమోని శ్రీకాంత్, గురాల నిర్మల, తులసి తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు రేవంత్ రెడ్డి

### -హామీల అమలు కాంగ్రెస్ తోనే సాధ్యం

వలిగొండ జులై 20 ప్రజా గొంతుక ప్రతినిధి

రైతు బాంధవుడు మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని హామీలు అమలు చేయాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. కీసర్ల మహేందర్ రెడ్డి. అన్నారు. శనివారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రాహుల్ గాంధీ సమక్షంలో ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చి రైతు ప్రభుత్వమని నిరూపించుకున్నారు అని అన్నారు. గ్రామాల్లో రైతులు పండగ చేసుకుంటున్నారని మూడు విడతలుగా లక్ష రూపాయల నుండి రెండు లక్షల రూపాయల వరకు ఆగస్టు చివరి వరకు అందరికీ అందజేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం రుణమాఫీ చేసినట్లు రైతులకు మెసేజ్ లు పంపించి బ్యాంకుల వద్దకు వెళితే రుణమాఫీ జరగలేదన్నారు. 31 వేల కోట్లతో 2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వంలో భాగస్వాములైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎమ్మెల్యే. కుంభం అనిల్ కుమార్ రెడ్డికి. ధన్యవాదాలు తెలిపారు.



### మాజీ శాసనసభ్యులుబూడిద బిక్షమయ్య గౌడ్ కు
## పుట్టినరోజు శుభాకాంక్షలు

### తెలిపిన బి ఆర్ ఎస్ నాయకులు గుణవేణి సైదులు యాదవ్

ప్రజా గొంతుక న్యూస్
యాదాద్రి (ఆత్మకూర్ ఎం)

ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ యువజన జిల్లా నాయకులు గునవేణి సైదులు యాదవ్ హైదరాబాద్ లోని ఆలేరు మాజీ శాసన సభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ ని వారి నివాస గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా గునవేణి సైదులు యాదవ్ మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు మీరు అండగా ఉండాలని కోరారు .



# ఫేక్ కాల్స్ తో అప్రమత్తంగా ఉండాలి: మంథని ఎస్ఐ వెంకటకృష్ణ

**ప్రజా గొంతుక న్యూస్/మంథని/ జులై 20**




మంథని నియోజకవర్గం పెద్దపల్లి జిల్లా మంథని మండలం లో, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీని అదునుగా చేసుకోని సైబర్ నేరస్తులు బ్యాంకుల లోగోలతో వాట్సాప్ చేస్తూ వివరాలు ఆడుగుతారని అలంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వెంకటకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... బ్యాంకు లోగో బ్లూ కలర్లో కొన్ని మోసపూరితమైన లింకులు పంపి మోసాలకు పాల్పడుతున్నారని, వీరిపై ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ లింక్ లను టచ్చేసిన, లేక డౌన్లోడ్ చేసుకున్న వాట్సాప్ సైబర్ నేరగాళ్ల కంట్రోల్‌లోకి వెళ్తుందన్నారు. గుర్తు తెలియని బ్లూలింక్లను లేదా ఏపీకే ఫైల్ కానీ డౌన్ లోడ్ చేసుకుంటే సైబర్ నేరస్తులు మీ గూగుల్, ఫొన్ పే యూపీఐ ఐడీల ద్వారా మీకు తెలికుండానే డబ్బులను దోచేస్తారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ , తెలిపారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. ఎవరైనా అనుమానితులు ఫోన్ చేస్తే తమకు సమాచారమివ్వాలని తెలిపారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కి కాల్ చేయాలన్నారు.మంథని. ఎస్ ఐ వెంకటకృష్ణ

# గ్రామపంచాయతీ సిబ్బందికి రేయిన్ కోట్ కిట్ అందజేత

**ప్రజా గొంతుక ప్రతినిధి శాయంపేట 20/07**

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలో వర్షాకాలం కావడంతో గ్రామపంచాయతీ సిబ్బందికి రెయిన్ కోట్స్ అందజేశారు నెక్స్ట్ జనరేషన్ యూత్ ఆధ్వర్యంలో పవనసుత ట్రేడర్స్ యజమాని మునుగుంట్ల సందీప్ రెడ్డి వర్షాలు ఉధృతం కావడంతో గ్రామపంచాయతీ సిబ్బందికి రెయిన్ కోట్ మరియు గొడుగు అందజేశారు ప్రతీసంవత్సరం వర్షాకాలంలలో రెయిన్ కోట్లు ఇస్తామన్నారు ఇందుకు సిబ్బంది నెక్స్ట్ జనరేషన్ యూత్ మరియు సందీప్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు



# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా పాట రిలీజ్



**ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్**

నల్గొండ పట్టణానికి చెందిన శ్రవణ్ కుమార్ దర్శకత్వములో, రమేష్ తోడిమేళ్ల సంగీతం అందించిన,దిలీప్ దేవగన్ ఆలపించిన నా కంటి పాప అమ్మ పాట ను తన చేతుల మీదుగా రిలీజ్ చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

# మహాలక్ష్మి అమ్మని శాకంబరి అలంకరణ

### ఆలయంలో ఘనంగా శాకాంబరి ఉత్సవం



**ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 20**

మంథని పట్టణంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ఆదివారం అమ్మవారిని శాకంబరీ అమ్మవారిగా అలంకరించనున్నారు. వ్యాస పూర్ణిమ, ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శాఖాంబరి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారిని అన్ని రకాల కూరగాయలతో దేదీప్యమానంగా అలంకరించనున్నారు. ఆలయంలో అమ్మవారికి ఉదయం 4 గంటలకు వేదోక్తంగా అభిషేకం, అర్చనలు, శ్రీ చక్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళలు సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణం చేనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అమ్మ మాట అంగన్వాడీ బాట

ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి

భీమాదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామం లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు ముల్కనూలో అంగన్వాడి సెంటర్ లో సామూహి క అక్షరాభ్యాసాలు నిర్వహించరు ఈ కార్యక్రమంలో సి డి పో స్వరూప రాణి సూపర్వైజర్లు సుశీల అనిత ఏఎన్ఎం స్వరూప మాడుగుల అనన్య మాడుగుల సుప్రీత చిటుకూరి రిశ్వంత్ చిట్కూరి కార్తికేయ ఎర్రజ్ శ్రీలక్ష్మి ఆరాధ్య ఆశాలు తల్లులు అంగన్వాడీ టీచర్లు లలిత అన్నపూర్ణ శోభారాణి రాధిక రాధ రజిత రమాదేవి సరోజన తదితరులు పాల్గొన్నారు



# ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల నాయకులు జాల మల్లేష్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని రుణమాఫీ చేసి రైతుల పక్షపాతి ప్రభుత్వం అనడానికి నిదర్శనం అని అన్నారు. రాబోయే కాలంలో ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని తెలిపారు. అధికారం చేపట్టిన ఏడు నెలల కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన కొనసాగిస్తూ, అనేక సంక్షేమ పథకాలను ముందుకు తీసుకుపోతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొంతం వెంకట్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మునగాల శివాజీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారసాల శ్రీకాంత్, ఎన్నపల్లి ముత్తిరెడ్డి, ఎన్నపల్లి రవీందర్ రెడ్డి, కొంతం శేఖర్ రెడ్డి, మారసాల రాములు, రైతులు మునగాల వెంకట్ రెడ్డి, గండికోట లింగయ్య, పల్లె చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

వైరా మున్సిపాలిటీ పరిధిలోని వైరా వన్ సెక్టార్ పరిధిలో అన్ని అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా వైరా వైరా లోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో మరియు సోమవారం -1 మరియు2 సెంటర్లలో తాటిపూడి1- మరియు2 సెంటర్లలో జింకల గూడెం అంగన్వాడి సెంటర్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. వైరా -1 మరియు 7 సెంటర్లలో సూపర్వైజర్ మాలతి పాల్గొన్నారు. మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. వైరా -4 సెంటర్లో ఏ డబ్ల్యు సి లో సిడిపిఓ శారద శాంతి అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీలత ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు పాపగంటి అరుణ తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజుల సమస్యలు పరిష్కరించాలి......




మనోహరాబాద్ 20 జూలై( ప్రజా గొంతుక)

తెలంగాణాలోని ముదిరాజుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ తరపున కాళ్ళకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్,మండల అధ్యక్షులు దాసరి నరేష్ ముదిరాజ్ లు శనివారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల తహసీల్దార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ లను బీసీ డీ నుండి బీసీ ఎ లోకి మార్చాలని,అలాగే 50 సంవత్సరాల వచ్చిన ముదిరాజ్ లకు ఆసరా పించన్లు ఇవ్వాలన్నారు.ముదిరాజ్ ల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన కో ఆపరేటివ్ సొసైటీకి ప్రతి సంవత్సరం 1000 కోట్ల నిధులు ఇవ్వాలని,చెరువు,కుంటలలోని మత్స్య సంపదపై ముదిరాజులకు పూర్తి హక్కులని కేటాయించాలని,తెలంగాణ మత్స్య కో ఆపరేటివ్ ఫెడరేషన్ కు వెంటనే ఎన్నికలు జరిపించి చైర్మన్,పాలక మండలిని ఏర్పాటుచేయాలని తెలంగాణా రాష్ట్ర ముదిరాజ్ మహాసభ తరపున కోరుతూ మండల తహసీల్దార్ కు వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలొ రంగాయపల్లి మాజీ సర్పంచ్ నాగభూషణం,ముదిరాజ్ సంఘం సభ్యులు బిక్షపతి,పురం గిరిధర్,సాదు సత్యనారయణ,కొత్తూరి నర్సింలు,సత్యనారాయణ,సాదు.వెంకటేష్,సాదు సుధాకర్,కుంట రాజు,రమేష్,బాను,తదితరులు పాల్గొన్నారు.

# సత్య హాస్పిటల్ యాజమాన్యం వారి ఆధ్వర్యంలో ఉచిత గుండె సంబంధిత వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: రాయికల్ టౌన్





జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని శ్రీ సత్య హాస్పిటల్ యాజమాన్యం వారి ఆధ్వర్యంలో డాక్టర్ ఉదయ్ కుమార్ రాయికల్ మండల పరిధి గ్రామాలలోని ప్రజల సౌకర్యార్థం ఈమధ్య వయసుతో సంబంధం లేకుండా ఎక్కువ శాతం బి. పి , మధుమేహం తో బాధపడుతూ గుండె సంబంధిత వ్యాధులతో చాలామంది తీవ్ర అనారోగ్యాలకు గురై ప్రాణాలు విడిచిన సందర్భంగా కూడా చాలా జరుగుతున్నాయి దానిని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తన వంతు సహాయంగా ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ శిబిరంలో మండలం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దాదాపు 200 మందికి పైగా ఉచిత గుండె (2 డి .ఇకో) పరీక్షలు శ్రీ సత్య హాస్పిటల్ వారు ఉచితంగానే ఈ పరీక్షలు నిర్వహించారు. పట్టణ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు మాట్లాడుతూ ఈ పరీక్షలు ఖర్చుతో కూడుకున్నవని అయినా సరే డాక్టర్ అందే ఉదయ్ కుమార్ ఖర్చుకు వెనకాడకుండా ఈ పరీక్షలను ఉచితంగానే చేయించారు. పరీక్షల అనంతరం వారికి తగు సూచన చేస్తూ మందులు వ్రాసి ఇవ్వడం జరిగింది. ఈ పరీక్షాలను వినియోగించుకున్న ప్రజలందర్నీ ఉద్దేశించి మాట్లాడారు శ్రీ సత్య హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ సత్యనారాయణ, రాయికల్ ఎస్సై అశోక్ కుమార్, డాక్టర్ సుశీల్, మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ యాజమాన్యం, మున్సిపల్ కౌన్సిలర్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు మ్యాకల రమేష్, మూటపెల్లి మాజీ సర్పంచ్ తిరుపతి, రామాజీపేట మాజీ సర్పంచ్ రవి, ఆర్.ఎం.పి డాక్టర్లు, ఆస్పత్రి సిబ్బంది మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ త్యాగం కృషి కొనసాగించాలి

## సి వై పుల్లయ్య, అర్జునరావు పిలుపు.....





ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ 50 ఏళ్లు విప్లవోద్యమం లో ప్రజల కోసం ఎనలేని త్యాగం చేశారని ఆయన నమ్మిన సిద్ధాంతం సోషలిజం కోసం కార్యకర్తలు ప్రజలు పోరాడాలని సిపిఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సివై పుల్లయ్య వైరా డివిజన్ కార్యదర్శి అర్జున్ రావు పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ ఎక్స్ ఆఫీషియో మెంబర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు అకాల మృతికి చిత్ర పటానికి పుష్పగుచ్ఛాలుంచి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సంస్మరణ సభనుపార్టీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ కె అర్జున్ రావు అధ్యక్షతన జరిగింది. హాజరైన కార్యకర్తలు అమరుడు రాయల చంద్రశేఖర్ కు ఘనంగా నివాళు లార్పించారు. ఈ సందర్భంగా సి వై పుల్లయ్య మాట్లాడుతూ,కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ బాల్యం నుండే ఆయన పెతనాన్న రాయల వెంకట నారాయణ, సోదరుడు రాయల సుభాష్ చంద్రబోస్ బాటలో నడిచాడని, ఆనాటి నుండి నేటి వరకు 50 ఏళ్ల పాటు విప్లవొద్యమంలో కొనసాగడని తెలిపారు. 1972లో ఖమ్మంలో ఎస్సార్ అండ్ బీజేఎన్ఆర్ కళాశాలలో విద్యార్థి సంఘ ఎన్నికలలో సహాయ కార్యదర్శిగా గెలిచి, పిడిఎస్యు లో ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని ఆయన తెలిపారు. 1975లో ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితం గడిపి పార్టీ ఇచ్చిన పనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో దలాలలో పనిచేస్తూ పో డుభూముల కోసం పోరాటాలు చేశాడని ఆయన అన్నారు . పార్టీ ఇచ్చిన బాధ్యతల ప్రకారం ఖమ్మం, వరంగల్, పశ్చిమగోదావరి గుంటూరు,హైదరాబాద్ జిల్లాలలో బాధ్యతలు నిర్వహించాడని వారు తెలిపారు. ఎన్నో ఎన్కౌంటర్లో నుండి తప్పించుకున్నాడని, ఎల్లన్న ఎన్కౌంటర్ సందర్భంగా కూడా ప్రజలకి ధైర్యం చెప్పి నిలబెట్టాడని ముఖ్యంగా ఇల్లందు ప్రాంతంలో చెరగని ముద్ర వేశారని ఆయన తెలిపారు. కాచన పల్లి ముస్మి ఎన్కౌంటర్లో ఐదుగురు అమరులు చనిపోయినప్పుడు ప్రజలను నిలబెట్టరని వారు చెప్పారు.కామ్రేడ్ చంద్రశేఖర్ అన్న నమ్మిన సిద్ధాంతం కోసం ఆశయాల కోసం ప్రజలు కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు తడకమళ్ల సీతారాములు ఎస్కే జానీ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ డివిజన కార్యదర్శి కొల్లి నాగేశ్వరరావు, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు బి ప్రతాప్ ప్రగశీల మహిళా సంఘం నాయకులు సాయమ్మ బి రమణ,పద్మ గ్రేసమ్మ చంద్రకళ అశోకు నవీను తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం దరఖాస్తుదారు పై కేసు పెట్టే నిబంధన లేదు

## సేవ రత్న జాతీయ అవార్డు గ్రహీత ఆర్టిఐ కొర్ర కిషన్ నాయక్

ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:



సమాచార హక్కు చట్టం (ఆర్ టీ ఐ ) కింద దరఖాస్తు చేసిన వ్యక్తిపైన ఎదుటి వ్యక్తి కేసు పెట్టి అర్హత లేదని అలాంటి నిబంధనలు ఆర్ టీ ఐ చట్టంలో ఎక్కడా లేవని పంజాబ్ హర్యానా హైకోర్టు తెలిపిందని ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ చట్టం కింద నమోదైన ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్.ఐ.ఆర్ )ను కొట్టి వేసిందని.పోర్జరీ,మోసం నేరపూరీత కుట్ర ఆరోపణలతో బజరంగ్ అనే వ్యక్తిపై హిస్సార్ జిల్లా లోని సమాచార సాంకేతిక పరిజ్ఞాన సంస్థ (డిఐటిఎస్)కు చెందిన ఒక్క కంప్యూటర్ ఆపరేటర్, ఎఫ్.ఐ.ఆర్.దాఖలు చేశాడని. తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న తన బంధువు సందీప్ కుమార్ సంతకం పోర్జరీ చేయడం ద్వారా బజరంగ్ ఆర్.టీ.ఐ చట్టంకింద దరఖాస్తు సమర్పించాడని అన్నారు, దరఖాస్తూ పీజును ఎగవేయడానికి ఇలా చేశాడని కంప్యూటర్ ఆపరేటర్ ఆరోపించారు.ఈ కేసు విచారించిన పంజాబ్ హర్యానా హైకోర్టు ధర్మసనం పిటిషన్ ను కొట్టివేసింది. ఆర్.టీ.ఐ. దరఖాస్తుదారుపైన కేసు పెట్టేందుకు తగిన నిబంధన ఏది ఆర్.టీ.ఐ. చట్టంలో లేదని ధర్మసనం స్పష్టం చేసిందని. ఆర్.టీ.ఐ.దరఖాస్తుతో ఈ కేసులో పీర్యాదుదరైనా డి.ఐ.టీ.ఎస్ ఉద్యోగికి ఎలాంటి ఆస్తినష్టం,మరే ఇతర నష్టం జరగలేదని, దరఖాస్తుదారుపై ప్రాసిక్యూషన్ చర్యలు చేపట్టే అధికారం పీర్యాదుదారుకు లేదని హైకోర్టు ద్వారా ప్రకటించింది.ఈ కేసులో క్రిమినల్ కేసు పెట్టవలసి వస్తే, ఆ పని సందీప్ కుమార్ చేయాల్సి ఉందని, కానీ తాను కేవలం ఆర్.టీ.ఐ. చట్టం కింద సమాచారం కోసం మాత్రమే దరఖాస్తు చేశానని ప్రదీప్ కుమార్ చెప్పాడని కోర్టు పేర్కొంది. ఖాళి కాగితాల మీద, ఒక ఆపీడవిట్ మీద డి.ఐ.టీ.ఎస్. కార్యాలయ సిబ్బంది తనచేత బలవంతంగా సంతకాలు చేయించారాని, వాటి సాయంతో పిటిషనరైనా బజరంగ్ పై తప్పుడు కేసు పెట్టారని ప్రదీప్ కుమార్ ఆరోపించినట్టు కోర్టు గుర్తు చేసింది.బజరంగ్ అతని బంధువైన సందీప్ కుమార్, బజరంగ్ సాయం చేశాడానే అభియోగం పై పోలీసులు నిందితుడిగా పేర్కొన్న మదన్ లాల్ జైన్ అనే ముగ్గురు వ్యక్తులు కోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు. తమపై దాఖలైన పోర్జరీ, నేరపూరిత కుట్ర, మోసం అభియోగలను కొట్టివేయవలసిందిగా వారు తమ పిటిషన్ లో కోర్టు ను అభ్యర్తించారు.నిజానికి డి.ఐ.టీ.ఎస్.కార్యాలయం గురించి సమాచారం కోరుతూ సందీప్ కుమార్ 2017లో ఆర్.టీ.ఐ. దరఖాస్తు సమర్పించాడని పిటిషనార్ల తరుపు న్యాయవాది కోర్టుకు విన్నవించారు.ఎఫ్.ఐ.ఆర్.లో పేర్కొన్నా ఆరోపణలు పూర్తిగా తప్పని,సందీప్ కుమార్ ను కాయలయానికి రప్పించి అతనిపై అక్కడి సిబ్బంది దౌర్జన్యం చేశారాని, తెల్ల కాగితాల మీద,అపీడవిట్ మీద బలవంతంగా సంతకం తీసుకుని బజరంగ్ పై కేసు పెట్టారని వారి తరుపున న్యాయవాది ఆరోపించారు. ఉభయ పక్షలా వాదనను హైకోర్టు ధర్మసనం ఆలకించింది ఒక కేసులో మోసం జరిగినట్లుగా నిరూపించాలంటే,నిందితుడు అవతలి వ్యక్తి నుంచి ఆస్తిని మరేదైనా ప్రయోజనాన్ని పొందడానికి అవతలి వ్యక్తిని మోసం చేసినట్టు రుజువు కావాలని, కానీ ఈ కేసులో పిర్యాదుదారు ఎలాంటి నష్టానికి గురికాలేదని, నిందితులు కూడా ఎటువంటి ప్రయోజనాన్ని పొందలేదని ధర్మసనం పేర్కొంది. పిటిషనర్లు పోర్జరీ చేశారానడానికి కూడా ఆధారాలు కనిపించడం లేదని న్యాయమూర్తి తెలిపారు. సమాచారం కోరిన దరఖాదారుపై ఎదురు కేసులు పెట్టే నిబంధన ఆర్.టీ.ఐ. చట్టంలో గాని,చట్టం పరిధిలోని విధివిధానాల్లో గాని లేదని హైకోర్టు పేర్కొంటూ ఎఫ్.ఐ.ఆర్. ను కొట్టివేసింది. అందుకు వీలు కల్పించాలేదన్న పంజాబ్, హర్యానా హైకోర్టు కార్యాలయం దాఖలు వేసిన ఎఫ్.ఐ.ఆర్ కొట్టివేశారు.

# ఘనంగా శ్రీ ఆందోల్ మైసమ్మ బోనాలోత్సవం ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామ పరిదిలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం నందు 19వ బోనాలోత్సవం ఘనంగా ప్రారంభించడం జరిగినది. మొదటి రోజు అఖండ దీపారాధన గణపతి పూజ పుణ్యా వచనము, అన్నదానము,హెూమము ప్రారంభం,ఆరగింపు, పుట్టమన్ను తెచ్చు కార్యక్రమములో కే మహేంద్ర కుమార్ సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్లగొండ జిల్లా వారు పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మోహన్ బాబు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమం నందు దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు చిలుకూరి మల్లారెడ్డి బుర్ర స్వామి గౌడ్ ముదిగొండ రమేష్ గుండు శ్రీహరి గౌడ్ చిట్టంపల్లి జంగయ్య ఈడ్దుల విజయ్ గంగాధర్ గణేష్ అత్తాపురం అంజిరెడ్డి. ఇలువర్తి రవీందర్ కంచర్ల ప్రవీణ్ రెడ్డి బాలగోని శ్రీకాంత్ మరియు మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు

## ప్రధానోపాధ్యాయులు పాండు రంగయ్య





కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు రంగయ్య సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల శ్రద్ధ పట్ల తల్లిదండ్రులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది.విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలి.ముఖ్యంగా విద్యార్థుల హెూం వర్క్ పరిశీలించి,మొబైల్ ఫోన్ కు దూరంగా ఉంచాలని అన్నారు.మీ అందరి సహకారంతో పదవ తరగతిలో ఉన్న విద్యార్థులను పూర్తి స్థాయిలో 10జీబీ తీసుకువచ్చేల ప్రయత్నిస్తామని తెలియజేశారు.తర్వాత విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాఠశాల మైదానంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సుధా రాములు,ఉపాధ్యాయులు కిరణ్ కుమార్,సరిత,రుక్మిణి,శివ శంకర్,యాదయ్య,శ్యాంసుందర్, మహమూద్,ఫీల్డ్అసిస్టెంట్నర్సింలు,శంకర్,లక్ష్మణ్,రాములు, రాఘవేందర్,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సమస్యలపై పోరాడి ప్రజానాయకుడు

## సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఘనంగా జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక /జులై 20/రంగా రెడ్డి జిల్లా బ్యూరో



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్భయంగా వెల్లడిస్తూ ప్రజాపక్షాన నిలుస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్యకు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

అనంతరం పలువురు మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పలువురు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించి మరిన్ని మెరుగైన సామాజిక సేవలు అందించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఆందోజు రవీంద్ర చారి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి జిల్లా సమితి సభ్యుడు ఆర్ యాదగిరి ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్నెపు ప్రభు తదితరులు పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా నామినేషన్ దాఖలు చేసిన సభావట్ రాజేందర్

ప్రజా గొంతుక /జులై 20/రంగా రెడ్డి జిల్లా బ్యూరో



తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామపంచాయతీ కర్న్యాస్ తాండకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సభావట్ రాజేందర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షు పదవికి శనివారం ఆన్లైన్లో నామినేషన్ దాఖలు చేసినట్లు రాజేందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలలో గత పది సంవత్సరాలుగా క్రియాశీలంగా పనిచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థి దశ నుండి విద్యార్థుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ సమన్వయంతో యూనివర్సిటీలో ఉద్యమాలు చేసిన రాజేందర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజల కోసం సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలను ప్రకటించడం జరిగిందని, ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ సభలో రాహుల్ గాంధీ 2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పినట్లుగానే నేడు రుణ మాఫీ చేశారన్నారు. రైతు బాంధవుడు, రైతు సమస్యలు ఎరిగిన వాడు.. రైతు కష్టాలను దగ్గరుండి చూసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు సంబందించిన పంట రుణాలను అది కూడా ఏకకాలంలో రూ.2లక్షల రుణ మాఫీ చేసి రైతు బాంధవుడిగా మారిన నాయకుడు రేవంత్ రెడ్డి ఒక్కరేనన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే కొన్నీ గ్యారెంటీలను అమలు చేశామని అన్నారు. ప్రతి రైతు కళ్లల్లో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. ముందుగా రూ.లక్ష వరకు రుణ మాపీ చేయడం జరిగిందని, ఈ నెలాఖరు వరకు 1.5 లక్షలు, ఆగస్టు 15 నాటికి మొత్తం 2 లక్షల రుణ మాఫీ చేయడం జరుగుతుందన్నారు. రుణ మాఫీ చేసిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిలకు రాష్ట్ర ప్రజలంతా రుణ పడి ఉంటారని రాజేందర్ పేర్కొన్నారు.

# మృతుడి కుటుంబానికి అండగా ఉంటా: కర్రోళ్ల స్వప్న భాస్కర్



**గోపాల్ పేట:-** మండల కేంద్రానికి చెందిన చెనగళ్ల శ్రీనివాసులు అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు విషయం తెలుసుకున్న కర్రల స్వప్న భాస్కర్ వారి అనుచరుల ద్వారా తక్షణ ఆర్థిక సాయం గా 5000 రూపాయలు పంపించారు ఆ డబ్బులను స్థానికులు వారి కుటుంబ సభ్యులకు అందించారు గతంలో కూడా మరణించిన వారి కుటుంబానికి ఆసరాగా ఉంటూ స్వప్న భాస్కర్ 5000 రూపాయల ఆర్థిక సాయం చేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం.డి మతిన్ వడ్డమాన్ రావి గంధం రాము ద్యారపోగు నాగరాజు వెంకటయ్య మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

## నిరుద్యోగులకు" భరోసా" 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం'

### టీపీసీసీ గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్

ప్రజా గొంతుక /జులై 20/ రంగారెడ్డి జిల్లా బ్యూరో



తెలంగాణ అంటే నిరుద్యోగానికి పర్యాయపదంగా ఉండేదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే చిత్తశుద్ధితో 30 వేల ఖాళీలను భర్తీ చేసి నిరుద్యోగులకు భరోసానిచ్చిందని టీపీసీసీ గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ అన్నారు. ఏ నిరుద్యోగ సమస్య అయితే తెలంగాణ ఆకాంక్షకు బలమైన కారణమయ్యిందో ఆ సమస్యలను పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నందుకు నిరుద్యోగుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు సివిల్స్ లో ప్రిలిమ్స్ సాధించి మెయిన్స్ కు ఎంపికైన యువతీ యువకులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించడం హర్షనీయమన్నారు పరీక్షలను సరైన సమయంలో నిర్వహించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని కష్టపడే విద్యార్థులకు ఈ ప్రభుత్వం భుజం తట్టి భరోసాని ఇస్తుందని అనడానికి "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం" కార్యక్రమమే ఇందుకు నిదర్శనం అని కొనియాడారు

## దేవాదాయ శాఖలో అర్చకుల బదిలీలు నిలిపియడం పట్ల హర్షం

### ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక సంఘం జేఏసీ అధ్యక్షుడువలివేటి వీరభద్ర శర్మ



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: దేవాదాయ శాఖలో అర్చకుల బదిలీలను నిలిపివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంపట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షుడు వలివేటి వీరభద్ర శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్చకుల బదిలీలు నిలిపియాలని అర్చక జేఏసి ఆధ్వర్యంలో పలు సమస్యలను ముఖ్యమంత్రి కి వినతి పత్రం అందించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## నవీన్ "పాలమూరు" ను జాగ్రత్తగా చూసుకో

పాలమూరు భవిష్యత్ నాయకుడివి నీవే

టిఆర్ఎస్ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గురించి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

ప్రజా గొంతుక /జులై 20/ రంగారెడ్డి జిల్లా బ్యూరో



బినవీన్ పాలమూరును జాగ్రత్తగా చూసుకో.. ప్రస్తుతానికి ఉమ్మడి పాలమూరు జిల్లాలో నువ్వు బీఆర్ఎస్ ఆశాకిరణం నీకు మంచి భవిష్యత్తు ఉంటుంది అంటూ టిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. శనివారం గవర్నర్ ను కలిసే క్రమంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గొడుగు తీసుకుని వర్షానికి అడ్డంగా కేటీఆర్ కోసం పట్టుకున్నారు. నవీన్ ను చూడగానే కేటీఆర్ ఈ విధంగా స్పందించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రజా ప్రతినిధిగా నీ ప్రస్థానం కొనసాగించాలని.. పాలమూరును జాగ్రత్తగా చూసుకోవాలని కార్యకర్తలకు అండగా నిలబడాలనీ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని కోరారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.ఆర్.ఎస్ అధినేత ఈ మాట చెప్పగానే నవీన్ కుమార్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఏ బాధ్యతలు పెట్టిన తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కార్యకర్తలకు అండగా నిలబడతానంటూ సమాధానం ఇచ్చారు..

## గిరిజన చట్టాలను విస్మరిస్తే సహించేది లేదు

### ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులు ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన చట్టాలను విస్మరిస్తే సహించేది లేదని, గిరిజన చట్టాల అమలు కొరకు ఆదివాసి యువకులు, మేధావులు ఐక్యంగా ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆదివాసి సంఘాల ఐక్య కార్యచరణ వేదిక నాయకులు పిలుపునిచ్చారు. శనివారం నడికుడి వివిఆర్ ఫంక్షన్ హాల్ లో కణితి రాముడు అధ్యక్షతన నిర్వహించిన ఆదివాసి సంఘాల ఐక్య కార్యచరణ వేదిక సమావేశంలో ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 9వ తారీకున జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో నిర్వహించే కార్యక్రమానికి మండలంలోని యావత్ ఆదివాసీ ప్రజానీకం పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. అదేవిధంగా ఈనెల 25 నుండి ఆగస్టు 8వ తేదీ వరకు మండలంలోని గ్రామ గ్రామాన ఆదివాసి జెండా ఎగరవేసి వారోత్సవాలు జరపాలని అన్నారు. గిరిజన చట్టాలైన 1/70 యాక్ట్, పీసా చట్టాలను విస్మరిస్తూ కొందరు అధికారులు గిరిజనేతరులకు కొమ్ముకాస్తూ ఆదివాసి హక్కులకు భంగం కల్పిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో ఆదివాసి నాయకులు కొమరం దామోదరరావు, సోయం కామరాజ్, ముర్రం వీరభద్రం, కుంజా శ్రీనివాస్, తెల్లం సీతమ్మ జడ్పిటిసి, రేసు లక్ష్మి ఎంపీటీసీ, సోంది మల్లు దొర, తునికి కామేష్, కల్లూరి ప్రసాద్, వరస చిన్నారావు, కారం గోపాలరావు, కనితి భద్రయ్య, ఆదివాసి పూజార్ల దళపతి ఉయిక చంద్రయ్య, కోడి చంటి, కాక రాంబాబు, అపక శ్రీను, కురసం రవి, సోయం నరసింహారావు, కొరసా రమణబాబు, కొరస మారయ్య, మట్ట నరసింహారావు, మరియు మండలంలో వివిధ గ్రామాల ఆదివాసి యువత, ప్రజాసంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.



## అజిలాపురం నుండి నర్సింహ పురం గ్రామాల అనుబంధ రహదారిని బి.టీ రోడ్డుగా మార్చండి

ప్రజా గొంతుక / మర్రిగూడ: మండలంలోని అజిలాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఆవాస గ్రామమైన నర్సింహ్మా పురం పోయే రోడ్డు సారైనది లేక గ్రామస్తులు రోడ్డు ఎక్కి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలల్లో ప్రజాప్రతినిధులు హామీలిచ్చి మరచిపోయారని కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి మేగవత్ చందు నాయక్ అన్నారు. అజిలాపురం గ్రామం నుండి నర్సింహ్మా పురం గేటు అనగా మెయిన్ రోడ్డు వరకు రోడ్డు పూర్తిగా కంకర తేలిపోయి రవాణా సౌకర్యానికి ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు అని అన్నారు. ప్రజల ఇబ్బందులను ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు గుర్తించి నర్సింహ్మాపురం రోడ్డును బి.టి రోడ్డుగా మార్చవలసిందిగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బుగ్గ లక్ష్మి నర్సింహ స్వామి మాజీ చెర్మన్ రొక్కం భాస్కర్ రెడ్డి, రఘు, శ్రీనివాస్, శ్రీను, రమేష్, శ్రీధర్, భగవంత్ రెడ్డి,జంగయ్య, శంకర్, శ్రీశైలం, శ్రీకాంత్, రవి, యాదగిరి, మల్లేష్, యాది, హర్ష తదితరులు పాల్గొన్నారు.



## డివైడర్ ను ఢీకొన్న కారు.....ఒకరు మృతి



మనోహరాబాద్ 20జూలై(ప్రజా గొంతుక)

కారు డివైడర్ ను డీ కొట్టి అదుపుతప్పి బోల్తా పడగా ఒక మహిళ మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ జాతీయ రహదారి బంగారమ్మ దేవాలయం వద్ద చోటు చేసుకుంది.వివరాల ప్రకారం హైదరాబాద్ లోని మూసాపేట్ కు చెందిన ఒక కుటుంబం బాసరకు కారులో వెళుతుండగా కాళ్ళకల్ బంగారమ్మ దేవాలయం వద్ద డివైడర్ను ఢీ కొట్టి అదుపుతప్పి రహదారి పక్కనున్న గుంతలో పడిపోయింది.అందులో ఉన్న ఆజరావు అనే మహిళ సంఘటన స్థలంలోనే మృతి చెందింది.మిగతా గాయపడ్డ వారిని తూప్రాన్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మెరుగైన చికిత్స కోసం భాస్కర్ రావు ను ఈఎస్ఐ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ మరణించారు.ఈ వాహనంలో ఏడుగురు పెద్దవారు,నలుగురు పిల్లలు ఉన్నారు.మృతురాలి కుమారుడు శిబూకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి..

### బీజేపీ నేత కొర్ర సాయినాథ్ నాయక్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- నిరుద్యోగ యువత న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ నేత కొర్ర సాయినాథ్ నాయక్ అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో యువత ఎన్నో త్యాగాలు, బలిదానాలు చేశారని, 1500 మంది తెలంగాణ బిడ్డలు అమరులయ్యారని తెలిపారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీజేపీ నిరంతర పోరాటం చేసి తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిందని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీలో పోలీసులు తుపాకులు ఎక్కుపెట్టి, లాఠీలు జులిపించగా సుష్మాస్వరాజ్ విద్యార్థుల ఆకాంక్షను, గుండె చప్పుడును పార్లమెంటులో వినిపించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఆయన కుటుంబం, బీఆర్ఎస్ పార్టీ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయకుండా నోటిఫికేషన్లు ఇవ్వకుండా తెలంగాణ యువతను మోసం చేశారన్నారు. బీజెవైఎం కార్యకర్తల పై, నిరుద్యోగుల పై కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ధర్నాచౌక్ లో ఉద్యమాలు చేయొద్దని నిషేధం విధించిన ఘనుడు కేసీఆర్ అని ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ పేరుతో నిరుద్యోగులకు అనేక హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక మోసం చేసిందన్నారు. 100 రోజుల్లో హామీలు నెరవేరుస్తామని చెప్పి ఏ ఒక్కటీ అమలు చేయడం లేదని విమర్శించారు. ఏరు దాటే దాకా ఓడ మల్లన్న ఏరు దాటాక బోడ మల్లన్న అనే చందంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. ఉస్మానియా విద్యార్థులను, నిరుద్యోగులను అవమానపర్చేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటాన్ని ఆయన ఖండించారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ఎక్కడపోయాయి ? జాబ్ క్యాలెండర్ గురించి మర్చిపోయారా అని నిలదీశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి అమలు చేయలేదని, ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం కూడా అమలు చేయడం లేదని ఆరోపించారు. విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డులు ఏక్కడ, ఎలక్ట్రిక్ స్కూటీలు ఏవి అని ప్రశ్నించారు. సెక్రటేరియట్ లోకి కాంగ్రెస్ నాయకులకు, పైరవీకారులకు ఎంట్రీ ఉంటుంది కాని, నిరుద్యోగ యువకులను వెళ్లనివ్వడం లేదన్నారు. కర్ణాటకలో సిద్ధరామయ్య ప్రభుత్వం, తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అతి తక్కువ కాలంలోనే ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్నాయని అన్నారు. బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తుందంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. అబద్ధాలు ఆడటం, మోసం చేయడం కాంగ్రెస్ కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీలే గుదిబండలుగా మారుతాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పిన విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల బతుకులు పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లుగా మారాయని చెప్పారు. గులాబీ జెండా పోయి చేయి గుర్తు జెండా వచ్చిందని కేసీఆర్ దోపిడీ పోయి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి దోపిడీ వచ్చిందని అన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆ పార్టీ మంత్రులు, హైకమాండ్ కు మాత్రమే లాభం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని, అధికార దుర్వినియోగం, పార్టీ ఫిరాయింపులు కొనసాగుతున్నాయని ఆరోపించారు. నాడు ప్రజా తీర్పునకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నారు. ప్రస్థుతం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లో చేర్చుకుంటూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని బీజేపీ నేత కొర్ర సాయినాథ్ నాయక్ మండిపడ్డారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలు దొందు దొందే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న, మోసపోయిన విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలకు అండగా బీజేపీ ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చేలా ఒత్తిడి తీసుకువచ్చేందుకు బీజేపీ పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు

ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 20 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం మండలం సుభాన్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ ముత్తమ్మ భర్త కీ"శే బొల్లు ముత్తయ్య స్వర్గస్థులైన విషయం తెలిసి మృతుడి స్వగ్రామం చేసురుకొని ముత్తయ్య అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడసానుభూతి తెలియజేసిన మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డితో పాటుసీనియర్ నాయకులు పోచారం. సుధాకర్ రెడ్డి ,తాజా మాజీ సర్పంచ్ పద్మా పాండు,పోచారం భాస్కర్ రెడ్డి, సి రాజు తదితరులు ఉన్నారు



## ఘనంగా గురు పౌర్ణమి ఉత్సవాలు.

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎల్బీనగర్ ఏ.సి.పి కృష్ణయ్య.

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 20 చిక్కిరి శ్రీకాంత్

సర్వ్ సమాజ్ మార్వెల్ గ్రానైట్ కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో నాగోల్ నువ్వుల బండ కాలనీలో శుభం కన్వెన్షన్ సెంటర్ లో గురు పౌర్ణమి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎల్బీనగర్ ఏ.సి.పి కృష్ణయ్య,నాగోల్ కార్పొరేటర్ సురేందర్ యాదవ్ పాల్గొన్నారు.ఏ.సి.పి కృష్ణయ్య మాట్లాడుతూ.వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడ అందరూ ఐక్యమత్యంతో కలిసి అందరూ కలిసి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ముఖ్య విషయం పైన చర్చించారు. డ్రగ్స్,దొంగతనాలు,చోరీలు,ఆన్లైన్ బెట్టింగ్లు, నేరగాళ్లకు దూరంగా ఉండండి అలాగే కనిపించిన పోలీసులకు అందజేయాలని తెలియజేశాడు.తెలియని వాళ్ళు ఎవరు అడిగినా ఓటీపీ వచ్చిందని చెప్పమంటే చెప్పకండి,చిన్నపిల్లల్ని మరి ఆడవారిని ఒంటరిగా ఎక్కడ పంపియకండి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాగోల్ ఎస్.హెచ్.ఓ సుధీర్ కృష్ణ,నాగోల్ ఎస్.ఐ శివ నాగ ప్రసాద్,సర్వ్ సమాజ్ మార్వెల్ గ్రానైట్ కాంట్రాక్టర్ మరియు మార్వాడి పాల్గొన్నారు.



## పుట్టిన రోజు సందర్భంగా రక్త దానం





ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరిజిల్లా,చౌటుప్పల్ మండలం, దేవలమ్మ నాగవరం గ్రామానికి చెందిన బొమ్మ విష్ణు పుట్టినరోజు సందర్భంగా శనివారం రోజు ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రిలో రక్తదానం చేశారు.అతనితో పాటు బొమ్మ నితిన్ కూడా పాల్గొన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు.

ఓయూ స్టూడెంట్ బొమ్మ విష్ణు కామినేని హాస్పిటల్ డాక్టర్లకు మరియు హాస్పిటల్ యజమాన్యనికి కృతజ్ఞతలు తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వంగర ఉన్నత శ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రెహమాన్

ప్రజాగొంతుక న్యూస్ //భీమదేవరపల్లి



ఎడతెరిపిలేని వర్షాల నేపథ్యంలో

మలేరియా, డెంగీ తదితర వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రెహమాన్ సూచించారు. వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విష జ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని అన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఆరోగ్యం కాపాడుకోడానికి కాచి వడపోసిన నీటిని త్రాగడం మంచిదని సూచించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్తో క్లోరినేషన్ చేయాలన్నారు. వంగర ఆస్పత్రిలో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. చిన్నపిల్లల పట్ల జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందన్నారు.

## నిర్మాణ పనులలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలి:: జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జులై 20: జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణ పనులలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులలో వేగం పెంచాలని, అవసరమైతే అదనపు వర్కర్స్ తో షిఫ్ట్ ల వారిగా పనులు చేయించాలని నాణ్యత ప్రమాణాలు లోపించకుండ వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సమీకృత కలెక్టరేట్ కార్యా లయం నిర్మాణ పనులు నిర్ణీత కాలంలో డిసెంబర్ మాసం లోపు పూర్తి చేసి అధికారులకు అందించాలని, నూతన కలెక్టరేట్ వచ్చే రహదారి కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ములుగు మండల తహసీల్దార్ విజయ భాస్కర్ ఉన్నారు.

## ప్రపంచానికి గొప్ప మేధా సంపదని అందిచగల శక్తి ఉపాధ్యాయ వృత్తి కి మాత్రమే ఉంది

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకిర్// నల్గొండ జిల్లా// నాగార్జునసాగర్ నియోజకవర్గం-//

ఉపాధ్యాయులని శాలువ, షీల్డ్స్ తో సన్మానించిన ఏ కేఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలం చిల్కాపురం గ్రామంలో పాఠశాల సిబ్బంది ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఏ కే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ చిల్కాపురం గ్రామ పాఠశాల లో పది సంవత్సరాలు పైగా సేవలు అందించి పాఠశాల అభివృద్ధి కి బాటలు వేసి, విద్యార్థుల ని అన్ని రంగాలలో ప్రవీణం కనబర్చేలా తీర్చిదిద్ది, విద్యార్థుల తల్లిదండ్రుల గుండెల్లో గొప్ప స్థానని సంపాదించి చిల్కాపురం గ్రామ పేరుని రాష్ట్ర స్థాయిలో నిలిపి జిల్లా, రాష్ట్ర స్థాయి అవార్డులు సొంతంచేసుకున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రధానోపాధ్యాయిలు కట్టెబోయిన సైదులు సార్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆకారపు శివ ప్రసాద్ సార్లి సేవలను కొనియాడారు. అదే విధంగా సంవత్సరం క్రితం నుండి అకింతభావం తో పనిచేసినలిశిరీష మేడంలి సేవలను అభినందిచారు. అదేవిధంగా పాఠశాల లో ఉపాధ్యాయుల గా అంకితభావం తో పనిచేస్తున్న ఎరానాగుల సైదులు సార్, పాఠశాల విద్యావాలంటరీలు కల్పన, వసంత మేడమ్ లలి సేవలను అభినందించారు.గ్రామ పాఠశాల అభివృద్ధి కి వారి సేవలు చిరస్మరణీయం అని ఉపాధ్యాయ వృత్తి మాత్రమే దేశానికి గొప్ప మేధా సంపదన అందించగల శక్తి ఉందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బాబురావు నాయక్, మాజీ సర్పంచ్ తుడుం రమణ ముత్తయ్య, ఎం ఈ వో తరి రాము, నోడల్ అధికారి శ్రీనివాస్, పల్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ రాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు రామాచారి, సీతరాం,రాజేష్, గ్రామ వార్డు మెంబర్స్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



## ముత్తారంలో ఇంట్లో చంపి గోన సంచిలో మూట కట్టి బావిలో వేశారు

### హత్యల పాల్గొన్న ముగ్గురి అరెస్ట్

### మంథని విలేకరుల సమావేశంలో గోదావరిఖని ఏసీబీ రమేష్

ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 20



పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో గత నెల 8వ తేదీన బావిలో మూట లో దొరికిన మహిళ అప్పు అడిగినందుకే మహిళను హత్య చేశారని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తెలిపారు. మంథని పోలీస్ స్టేషన్ లో శనివారం సమావేశంలో మంథని సీఐ వెంకటేశ్వర్లు, ముత్తారం ఎస్సై మధుసూదన్ రావులతో కలిసి నిందితుల వివరాలను తెలిపారు. ఈనెల 5వ తేదీన ముత్తారంకు చెందిన అమ్ము రజిత అలియాస్ లావణ్య తన ఇంటి సమీపంలో ని పెరగ రాజేశ్వరి (65) వద్దా అప్పు లక్ష యాభై వేలు అప్పు తీసుకుందని రాజేశ్వరి తరచూ అప్పు డబ్బులు ఇవ్వమని అడిగినందుకు అగ్రహంతో 8వ తేదీన అప్పు ఇస్తానని రాజేశ్వరుని ఇంటికి పిలిచి నా లావణ్య మరో వ్యక్తి కుక్క మూడు తిరుపతి తో పాటు భర్త రవి అలియాస్ రమేష్ తో కలిసి ఇంట్లో గొంతు నులిమి చంపి అదే రాత్రి గోన సంచిలో మూటగట్టి బావిలో పారుపల్లి వెళ్లే వ్యవసాయ బావిలో వేశారన్నారు ముగ్గురిని శనివారం ఉదయం వెంకటేశ్వర్లు ఎస్సై మధుసూదన్ రావులు అరెస్ట్ చేశారని తెలిపారు అప్పు ఇచ్చిన రాజేశ్వరి తమను తరచుగా డబ్బులు ఇవ్వమని ఇబ్బందులు పెట్టేదని అందుకే ఆమెను హత్య చేసి రాజేశ్వరి ఒంటిపై ఉన్న బంగారం తీసుకున్నట్లు ఏసిపి తెలిపారు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచామన్నారు హత్య చేసిన నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సీఐ ఎస్ఐ లతోపాటు కానిస్టేబుల్స్ దుబాసి రమేష్ బాలగాని కిరణ్ లను ఏసీపీ అభినందించారు.

## రావి ఆకుపై సాయి బాబాను చిత్రించిన బ్రహ్మ చారి

మనోహరాబాద్ 20జూలై(ప్రజా గొంతుక)



గురుపౌర్ణమి సందర్భంగా మెదక్ జిల్లా మనోహరాబాద్ కు చెందిన సుక్ష్మ కళాకారుడు బ్రహ్మ చారి రావి ఆకుపై సాయిబాబా చిత్రాన్ని గీసి తన భక్తిని చాటుకున్నాడు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మ రక్షణ కోసం తన గుండెల్లో సాయిబాబాను దాచుకొన్నానని,భక్తితో కొలిచే భక్తులను ఎల్లవేళలా కాపాడే సాయిబాబా కృపకు మనమందరం పాత్రులు కావాలన్నారు.ప్రస్తుతం వారు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిత్రలేఖన ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ,చిత్రలేఖనంలో అనేక మంది విద్యార్థులను జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా తీర్చిదిద్దుతున్నారు.

## అధిక వర్షాలకు తగు జాగ్రత్తలు పాటించాలి...

### ఓదెల తాసిల్దార్ బి,యాకన్న

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :




ఓదెల మండలంలోని ప్రజలందరూ తుఫాన్ ప్రభావంతో అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన సందర్భంగా మండలంలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని స్థానిక తాసిల్దారు బి,యాకన్న అన్నారు రెండు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించడం వలన అవసరమైతే తప్ప వర్షంలో వెళ్లకూడదని అదేవిధంగా వ్యవసాయ బావుల కాడికి పోయే రైతులు కరెంటు డబ్బాలు కరెంటు షాకు వచ్చే ప్రమాదం ఉన్నందున గమనించి స్టాటరు డబ్బాను ముట్టుకోవాలని లేకుంటే ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని అదేవిధంగా గ్రామాలలో శిథిలంలో ఉన్న ఇంటిలో ఉండకూడదని అదే విధంగా ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి జాగ్రత్తగా ఉండాలని వర్షాల వల్ల అధిక నీరు చేరి ఒర్రెలు వాగులు వర్షపు నీటితో నిండి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని మానేరు పరివాహక ప్రాంత రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు అదేవిధంగా వర్షాలతో ఇంటి గోడలు నాని విద్యుత్ సరఫరా ఐ ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వైరు తీగలకు ఇంటి ముందల రేకులకు కరెంటు సరఫరా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున చాలా జాగ్రత్తగా ఉండాలని తాసిల్దార్ బి,యాకన్న తెలియజేశారు.

## కొన్నె అంగన్వాడి నీ సందర్శించిన కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

ప్రజా గొంతుకప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి చిన్నారుల అక్షరాభ్యాసంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, కలెక్టర్ అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు ,ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పూలమొక్కను నాటి జ్యోతి ప్రజ్వలన గావించి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రారంభించారు ,అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రంలోని ప్రీ ప్రైమరీ విద్యకు సంబంధించిన మెటీరియల్ ను పరిశీలించి, సంబంధిత టీచర్లను అభినందించారు. ఈ క్రమంలో బొమ్మరిల్లు, కార్నర్స్, ప్రొఫైల్ బ్యాగ్స్, జూ పార్క్ వంటి ప్రీ ప్రైమరీ విద్యా మెటీరియల్ ను తనిఖీ చేశారు, అలాగే పిల్లలు చెప్పే కథలను, అంగన్వాడీలో చిన్నారులకు నిర్వహించే తదితర కార్యక్రమాలను పర్యవేక్షించారు,అదే విధంగా చిన్నారుల తల్లులతో సమావేశం నిర్వహించి, 3-5 ఏళ్ల వయసు గల పిల్లలు అంగన్వాడీల్లో ఉండాలన్నారు, వారికి ప్రీ ప్రైమరీ విద్యను అందించేందుకు శిక్షణ అందించడానికి అంగన్వాడీ టీచర్లు అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు, అలాగే పిల్లల ఎదుగుదలపై అవగాహన కల్పించారు ప్రతి వారం వారవారం కేంద్రానికి వచ్చి తమ తమరి పిల్లల వయసుకు తగ్గ ఎత్తు, బరువు కొలతలను పర్యవేక్షించాలని సూచించారు, ఆరోగ్యలక్ష్మి పథకం కింద అందించే పౌష్టికాహారం గురించి, కేంద్రాలకు వచ్చే భోజనం తింటున్నారా, లేదా తెలుసుకున్నారు, అలాగే గర్భిణీలు, బాలింతలను అడిగి తెలుసుకున్నారు,ఈ క్రమంలో ప్రతి రోజూ ఐదు సార్లు శుచిరుచికరమైన ఆహారాన్ని తీసుకోవాలని, గుడ్లు పాలు పప్పు వంటి బలమైన భోజనాన్ని తినాలని, తల్లీబిడ్డలు ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు. అనంతరం స్థానిక బచ్చన్నపేట మండలంలోని అమ్మ ఆదర్శ మోడల్ పాఠశాలను సందర్శించి, తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందించే ఆహారాన్ని పర్యవేక్షించి, నాణ్యమైన సరకులతో నిత్యం పరిశుభ్రతా చర్యలు పాటిస్తూ విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి భోజనాన్ని అందించాలని సూచించారు. ఆదర్శ పాఠశాలల కమిటీల కింద ఉన్న తల్లిదండ్రులు పాఠశాలలను సందర్శించి, విద్యార్థుల అకాడమిక్ కు సంబంధించిన మార్కులను మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించాలని సూచించారు, ప్రతి నెలలో మూడవ శనివారం నిర్వహించే పేరెంట్ మరియు టీచర్ సమావేశంలో పాఠశాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే చర్చించాలని,అదే విధంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు, మధ్యాహ్న భోజనం ఎలా ఉంది ఉపాధ్యాయులు చెప్పే బోధన పాఠాలను శ్రద్ధగా వింటున్నారా ప్రతి రోజూ బడికి హాజరవుతున్నారా అని అడిగారుఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, డీడబ్ల్యూఓ జయంతి, డీఈఓ రాము, జీసీడీఓ గౌసియా బేగం, సీడీపీఓ రమాదేవి, సూపర్వైజర్ కవిత, ఎస్సై సతీష్ కుమార్ సంబంధిత అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి డిక్లరేషన్ అమలు చెయ్యాలి

### రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన

### తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: హైదరాబాదులోని బంజారాహిల్స్ వద్ద రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని ఆయన నివాసం వద్ద కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని కోరుతూ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, బీసీ ప్రతినిధుల బృందం కలిసి కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని శనివారం కోరారు. గత ప్రభుత్వం ఒంటెద్దు పోకడల విధానాల వలన బీసీలు స్థానిక సంస్థలలో ప్రాతినిధ్యాన్ని భారీగా నష్టపోయారని మంత్రికి గుర్తు చేసారు,

కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మెనీ ఫెస్టో లో బీసీల అభ్యున్నతి కోసం రాహుల్ గాంధీ గారి అభీష్టం మేరకు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కులగనణ జరిపించి బీసీలకు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్స్ %ఒ% సివిల్స్ కన్స్ట్రక్షన్ లో మరియు మెంటేనేన్స్ లో 42% రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ పేరు తో దేశం గర్వించదగ్గ సీనియర్ బీసీ నాయకులు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దారమయ్య చేతులమీదుగా విడుదల చేసారు, కామారెడ్డి డిక్లరేషన్ ను ప్రతిష్టంగా అమలు పరచాలని, తక్షణమే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కలగనణ మొదలు పెట్టాలని కులగనణ పూర్తి అయినా తరువాత స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలి అని గత అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తి చేయాలి అని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు చేసిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందిస్తూ బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని బీసీ ల అభ్యున్నతి కోసం పాటుపడతామని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమం లో నగిరి ప్రవీణ్ కుమార్ పటేల్ ఓయూ విద్యార్థి జేఏసీ కన్వీనర్, ఎర్ర శ్రీహరి గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, గిరగాని బిక్షపతి గౌడ్ రాష్ట్ర కార్యదర్శి బీసీ సంక్షేమ సంఘం, పెంట అజయ్ పటేల్ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు, సాయి కిరణ్, శ్రీనాథ్, నిమ్మల శ్రీనివాస్, కాటం రాజు యాదవ్, ప్రశాంత్, రాజేష్,బీసీ యువజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు,



## ఫిర్యాదుల సత్వర పరిష్కారం విద్యుత్ ప్రజావాణి...

### సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్

**ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి:**



పెద్దపల్లి వినియోగదారులకు మరింత చేరువయ్యి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా వారి ఫిర్యాదులను తీసుకొని వాటిని సకాలంలో పరిష్కరించేందుకు ప్రతి సోమవారం " విద్యుత్ ప్రజావాణి" నిర్వహించనున్నట్లు పెద్దపల్లి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ తెలిపారు,ఇట్టి కార్యక్రమాన్ని విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం కొరకు టీజీ ఎన్పీడీసీఎల్ సర్కిల్ పరిధిలోని అన్ని ముఖ్య కార్యాలయాల్లో అనగా సర్కిల్ ఆఫీస్,డివిజన్ ఆఫీస్, ఈఆర్వో.సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్ లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు,డివిజన్ ఆఫీస్,ఈఆర్వో, సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్ లలో "ప్రతి సోమవారం "ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు మరియు సర్కిల్ ఆఫీస్ లో అదే రోజు సమయం మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు,విద్యుత్ ప్రజా వాణి కార్యక్రమాన్ని వినియోగదారుల సేవే లక్ష్యంగా, వారి ఫిర్యాదుల సత్వర పరిష్కారం చూపే విధంగా విద్యుత్ ప్రజావాణి" ను సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తీర్చిదిద్దారని ఒక ప్రకటనలో తెలిపారు.

## గోదావరి నీటి ఉధృతి పెరిగింది:: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

### జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.**

ములుగు జూలై 20: గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు, ఇతర రాష్ట్రాలు కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి పొంగిపొర్లుతున్నాదని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరదల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అప్రమత్తంగా ఉండేందుకు సూచనలు సలహాలు చేశారు. లోతట్టు గ్రామాలతో పాటు వరద ముప్పు గురైన గ్రామాలలోని గర్భిణీ స్త్రీలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వైద్యశాఖ అధికారులు ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉన్న గృహాల వారిని వారి ఇండ్లను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారుల ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలని సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని ఆయన కోరారు.భారీ వర్షాల కారణంగా జిల్లాలోని చెరువులు, కుంటలు, సరస్సులలోకి చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు చేపల కోసం వెళ్ళవద్దని, పొంగి పొర్లుతున్న వాగులు వంకలు, జలపాతాల వద్దకు వారి ఆనందం కోసం సెల్ఫీలు తీయడానికి వెళ్లవద్దని అన్నారు. పై రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి ఉధృతి పెరిగిందని, జిల్లాలోని ఏజెన్సీ మండలాలకు సంబంధించిన ప్రజలు వాగులు వంకలు దాటడానికి ప్రయత్నించ వద్దని తెలిపారు. జిల్లాలో ఎలాంటి విపత్తు ఎదురైన జిల్లా యంత్రంగం అప్రమత్తంగా ఉందని, అన్ని శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని ఉండాలని సూచించామని కలెక్టర్ తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నె%శ%. 6309842395. 08717-293246 లేదా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారుజిల్లా ప్రజలందరూ ఈ వర్షా కాలం లో జాగ్రత్తలు పాటిస్తూ, వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.



## హరీష్ రావు రాజీనామాకు రెడీగా ఉండు

### రెండు లక్షల రుణమాఫీ చరిత్రలో నిలిచిపోతుంది

### చేర్యాల మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

రైతన్నకు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట రెండు లక్షల రుణమాఫీని సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చిన సందర్భంగా, మొదటగా లక్ష రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందని ,హర్షించదగ్గ విషయమని అన్నారు. ఆగస్టు 15 లోపు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడం జరుగుతుందని ,రుణ మాఫీ చేస్తే రాజీనామా చేస్తా అన్న హరీష్ రావు రాజీనామా చేయడానికి రెడీగా ఉండు అని చేర్యాల మార్కెట్ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి అన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన కార్యక్రమం అని అన్నారు. బచ్చన్నపేట రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ అమలు చేస్తుందని తెలిపారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంలో రుణమాఫీని ఏడాదికి 25వేల చొప్పున నాలుగు విడతలుగా లక్ష రూపాయలు మాత్రమే అమలు చేసిందన్నారు. 2018లో మరో సారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదేండ్లు అధికారంలో ఉన్నప్పటికీ రుణమాఫీ అమలు చేయలేదన్నారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చేతిలో పెట్టినప్పటికీ రుణమాఫీని అమలు చేయడంలో వైఫల్యం చెందిందని, గత పాలకులు కాంగ్రెస్ అమలు చేస్తున్న రుణమాఫీ పై అవాక్కులు చెవాకులు పేల్చడం, అభాండాలు మోపే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. ఆగస్టు 15లోగా మిగతా లక్ష రూపాయలు రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు.